# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 24 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 17 - జూలై- 2025


## 699 లీటర్ల కల్తీ కల్లు ధ్వంసం



## రాష్ట్రంలో 3 రోజులపాటు వర్షాలు

నేటి నుంచి 3 రోజులపాటు రాష్ట్రంలో మోస్తరు వర్షాలు

ఇవాళ, రేపు, ఎల్లుండి పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

రానున్న 3 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా



అమరావతి: రాజస్థాన్ పరిసరాల్లో వాయుగుండం కొనసాగుతోంది. ఇది బుధవారానికి పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర రాజస్థాన్ మీదుగా ప్రయాణించనుంది. మరోవైపు ఉత్తర ఝూర?ండ్, దక్షిణ బిహార్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది బుధవారం నాటికి పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర్‌ప్రదేశ్ వైపు వెళ్లనుంది. మిగతా..2లో

## డమాస్కస్ సైనిక ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడులు

రక్షణ శాఖ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు

సిరియన్ సైనిక వర్గాలు వెల్లడి

యాంకర్ న్యూస్ చదువుతుండగా

లైవ్‌లో బాంబు దాడి దృశ్యాలు

సాయుధ ఘర్షణలో 100 మంది ప్రాణాలు కోల్పోయారు.



సిరియా రాజధాని డమాస్కస్‌లోని సైనిక ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు నిర్వహించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ రక్షణ శాఖ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని మిగతా..2లో

- కాళేశ్వరం ప్రాజెక్టు చుట్టూ అవినీతి ఆరోపణలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి.
- మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు అక్రమాలు భారీగా వెలుగులోకి రావడంతో ఈడీ కీలక నిర్ణయం తీసుకుంది.
- ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది అవినీతి ఇంజనీర్లపై విచారణ చేయాలని సిద్ధమైంది.




హైదరాబాద్: కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ప్లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి.

ఇంకొంత మందిపై ఫోకస్..

ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.

కొడుకు కంపెనీలపై కూడా..

ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్

## రేవంత్‌లా దొంగలు, లంగలు... కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు!

- అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని కేటీఆర్ అన్నారు.
- అందుకే ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని..
- లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను దేశంలో కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు.



హైదరాబాద్, జులై 16: తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . మిగతా..2లో

## జాగ్రత్త పడండి.. రేవంత్ సర్కార్‌కు కవిత సూచన!



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకోకుండా ప్రభుత్వం కేవియట్ పిటిషన్ వేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో..

రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడము అంతే ముఖ్యమన్నారు.

హైదరాబాద్, జులై 16: ఈరోజు తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో తెలంగాణ జాగృతిఅధ్యక్షురాలు, మిగతా..2లో

## ముగిసిన సీఎంల భేటీ.. మంత్రి నిమ్మల కీలక వ్యాఖ్యలు



- న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన సమావేశం ముగిసింది.
- దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం ముగిసింది.
- ఈ భేటీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ

# నీటి వ్యవహారాలపై చర్చ

### తెలుగు రాష్ట్రాల నీటి వ్యవహారాలపై ఇరు రాష్ట్రాల సీఎంలతో ప్రత్యేక భేటీ

- చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో సమావేశమైన కేంద్రమంత్రి సీఆర్ పాటిల్
- 11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ప్రాజెక్టులను వివరించనున్న ఏపీ ప్రభుత్వం ఎగువ రాష్ట్రంగా వాడుకున్న నీటి వినియోగ ఆధారాలనూ అందించనుంది.
- ఏపీ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో పాటు తెలంగాణ ప్రతిపాదించిన 10 అంశాలపై ఈ సమావేశం
- లక్ష్యాలు వివరించేలా సమగ్ర నివేదిక: ఈ సీఎంల సమావేశంలో ఏపీ ప్రధానంగా పోలవరం




ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ అయ్యారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఏపీ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో పాటు తెలంగాణ ప్రతిపాదించిన 10 అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు సీఎంలు చర్చించనున్నట్లు సమాచారం. అలానే ఈ సమావేశానికి రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇంక ఇరు రాష్ట్రాల సీఎస్‌లు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరయ్యారు. సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ఇరువురు సీఎంలు సమావేశమయ్యారు.


## మరో 2 వేల మందికి ఇళ్ల పట్టాలు



- పేదలకు టిడ్కోఇళ్లు ఇచ్చేందుకు ప్రణాళికలు’
- మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి లోకేశ్ సమీక్ష
- మంగళగిరిలో మరో 2 వేల మందికి త్వరలో ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశం

అమరావతి : మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మిగతా..2లో

## భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని పదేపదే అంటున్న ట్రంప్



- 21న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మోదీ సమాధానం చెప్పాలన్న జైరాం
- ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కాంగ్రెస్ నేత

## సీఎంల భేటీ వేళ.. సీమపై విషం చిమ్మిన జగన్

- రాయలసీమపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మరోసారి విషం చిమ్మారు.
- బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం చేయడం సరికాదన్నారు.
- మిగులు జలాలపై స్పష్టత లేకుండా ఎలా అని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.



అమరావతి, జులై 16: రాయలసీమపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మరోసారి విషం చిమ్మారు. న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతున్న సమయంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం జాతీయ మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గోదావరిపై బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. మిగుల జలాలపై స్పష్టత లేకుండా ఈ లింక్ ప్రాజెక్ట్‌ను ఎలా నిర్మిస్తారంటూ ఏపీ ప్రభుత్వాన్ని మిగతా..2లో

# జమ్ము కశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించండి

### మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

- పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్?
- జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఐదేళ్లుగా ప్రజలు కోరుతున్నారని
- జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నట్లు అనేకమార్లు చెప్పిన ప్రభుత్వం,



ఢిల్లీ : జమ్ము కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంయుక్తంగా ఓ లేఖ రాశారు. అలాగే రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో లద్దాఖ్‌ను చేర్చే అంశాన్ని బిల్లులో పొందుపర్చాలని కోరారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఐదేళ్లుగా ప్రజలు కోరుతున్నారని చెప్పారు. వారి కోరిక చట్టబద్ధమైనదే కాకుండా రాజ్యాంగ, ప్రజాస్వామ్య హక్కు అని ప్రధానికి రాసిన లేఖలో ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా కల్పించిన మిగతా..2లో

# తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ - నీటి వ్యవహారాలపై చర్చ

భేటీలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చించారు. సీఎంలు తమ అధికారిక నివాసాల్లో సుమారు గంటన్నరపాటు సీఎస్‌లు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. లక్ష్యాలు వివరించేలా సమగ్ర నివేదిక: ఈ సీఎంల సమావేశంలో ఏపీ ప్రధానంగా పోలవరం - బనకచర్ల లక్ష్యాలు వివరించేలా సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం. సముద్రంలో వృథాగా కలిసే జలాలనే వాడుకుంటామని చెప్పనున్నట్లు తెలిసింది. గోదావరిలో 100 ఏళ్ల సరాసరి ప్రవాహాల గణాంకాలు వివరించనున్నారు. ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పనున్నారు. బనకచర్ల ద్వారా గరిష్ఠంగా 200 టీఎంసీలే తరలిస్తామని చెప్పనున్న ఏపీ దీనివల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండబోదని చెప్పనున్నారు. 11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ఏ ప్రాజెక్టుకూ అభ్యంతరం చెప్పలేదన్న ఏపీ ఇదే విషయాన్ని కేంద్ర జలశక్తి శాఖ భేటీలో చెప్పనున్నట్లు తెలిసింది. సముద్రంలో వృథాగా కలిసే నీటి వినియోగంలో అపోహలకు తావులేదన్న ఏపీ దిగువ రాష్ట్రంగా వృథా నీటినే వాడుకుంటామని వివరించనుంది. ఇదే విషయాన్ని తెలంగాణ, కేంద్రం అర్థం చేసుకోవాలని స్పష్టం చేయనుంది. 11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ప్రాజెక్టులను వివరించనున్న ఏపీ ప్రభుత్వం ఎగువ రాష్ట్రంగా వాడుకున్న నీటి వినియోగ ఆధారాలనూ అందించనుంది.

# డమాస్కస్ సైనిక ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడులు

ఇజ్రాయెల్ దాడి చేసిందని సిరియన్ సైనిక వర్గాలు కూడా ధృవీకరించాయి. సిరియాలోని స్వెయిదా ప్రాంతంలో స్థానిక మిలీషియాల మధ్య జరిగిన సాయుధ ఘర్షణలో 100 మంది ప్రాణాలు కోల్పోయారు. మైనార్టీ షియా తెగకు చెందిన డ్రూజ్ మిలీషియాకు, సున్నీ బెడ్విన్ తెగలకు మధ్య ఆదివారం ఘర్షణ జరిగింది. డ్రూజ్ జాతికి చెందిన ఒక కూరగాయల వ్యాపారిని కొందరు సాయుధులు దోచుకోవడంతో సమస్య ప్రారంభమైందని అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 లక్షల మంది డ్రూజ్ జాతీయులు ఉన్నారు. అందులో సగం మంది సిరియాలో ఉన్నారు. మిగిలిన వారు ఇజ్రాయెల్, లెబనాన్ దేశాల్లో నివసిస్తున్నారు.

### లైవ్‌లో బాంబు దాడి

సిరియా రక్షణ శాఖ కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. లైవ్‌లో ఒక న్యూస్ యాంకర్ వార్తలు చదువుతుండగానే వెనుకబాంబు దాడి జరిగింది. ఒక్కసారిగా భారీ శబ్దాలు రావడంతో ఆ న్యూస్ యాంకర్ భయంతో పరుగెత్తింది. ఈ న్యూస్ ఛానల్ కార్యాలయానికి సమీపంలోనే రక్షణ శాఖ కార్యాలయం ఉంది.

## జమ్ము కశ్మీర్?కు రాష్ట్రహోదా పునరుద్ధరించండి

ఉదంతాలు ఉన్నాయే తప్ప స్వాతంత్ర్యం వచ్చాక ఓ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చలేదన్నారు. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నట్లు అనేకమార్లు చెప్పిన ప్రభుత్వం, 370 అధికరణపై జరిగిన విచారణ సందర్భంగా సుప్రీం కోర్టుకు ఇదే విషయం చెప్పినట్లు ఖర్గే, రాహుల్ గుర్తుచేశారు. అందువల్ల పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించే బిల్లు తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు చెప్పారు. జులై 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో జమ్ముకశ్మీర్? రాష్ట్ర హోదా పునరుద్ధరణ అంశంతో పాటు పహల్గాం ఉగ్రదాడి, బిహార్? ఎన్నికల ఓటర్ జాబితా సవరణ అంశాలను లెవనెత్తాలని కాంగ్రెస్? నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే కేంద్రానికి లేఖ రాసింది.

### అసోం సీఎం హిమంత బిశ్వ శర్మపై ఫైర్?

మరోవైపు బుధవారం అసోంలో చేపట్టిన ర్యాలీలోనూ కాంగ్రెస్? అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే పాల్గొన్నారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తనను తాను రాజులా భావిస్తున్నారని రాహుల్? విమర్శించారు. ఆయన చేసిన అవినీతికి జైలుపాలు అవుతారని జోస్యం చెప్పారు. "మీడియా వాళ్లని మిత్రులుగా పిలుస్తుంటాను. కానీ వాళ్లు మన నిజమైన మిత్రులు కాదు. ఎందుకంటే వారు ఈ మధ్య కాలంలో నిజాలను చూపించడం లేదు. అంబానీ, అదానీ, మీ సీఎం ఏం చెపితే అదే చూపిస్తున్నారు. 24 గంటలూ ప్రధాని మోదీ, అమిత్ షా ముఖాలనే చూపిస్తారు. యువతకు ఉపాధి లేదు. పెట్రోల్, డీజిల్? ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దేశంలో ద్రవ్యోల్బణం, ప్రైవేటీకరణ సాగుతోంది. ఇదే కాంగ్రెస్- బీజేపీ మధ్య ఉన్న తేడా. మేం పేదలు, కార్మికులు, రైతులు, చిరుద్యోగుల కోసం పోరాడుతాం. వారు మాత్రం ధనికుల కోసం మాత్రమే ఆలోచిస్తారు."

# రాష్ట్రంలో 3 రోజులపాటు వర్షాలు

రాజస్థాన్, ఝార?ండ్, బిహార్ మీదుగా బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కొనసాగుతోంది. ఈ పరిస్థితుల కారణంగా బుధ, గురువారాల్లో పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలకు అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా రానున్న 3 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బుధ, గురువారాల్లో రాష్ట్రంలో తేమ, ఉక్కపోత వాతావరణం ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. విశాఖ, తుని, కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, నందిగామ, గన్నవరం, బాపట్ల తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల నుంచి 7 డిగ్రీల వరకు పెరిగాయి ఉపరితల ఆవర్తనాల ప్రభావం కారణంగా ఈ సంవత్సరం ప్రారంభంలోనేట్క వడగాలుల తీవ్రత తగ్గి, వేసవి ముందుగానే పూర్తయింది. ఎండ తాపం నుంచి ప్రజలు ఉపశమనం పొందారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. పొడి వాతావరణం వల్ల వారం రోజులుగా వర్షాకాలంలో కూడా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. పశ్చిమ బెంగాల్ నుంచి ఉత్తరప్రదేశ్ వరకు వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడుతున్నాయి. ఈ కారణంగా తేమ అక్కడే ఉండి పోవడం వల్ల దిగువ ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంది. పల్నాడు జిల్లాలో అత్యధికంగా: రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో 39 డిగ్రీలకు పైగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పల్నాడు జిల్లాలోని జంగమహేశ్వరపురంలో సోమవారం నాడు అత్యధికంగా 40.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కళింగపట్నం, విశాఖపట్నం, తుని, కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, గన్నవరం, బాపట్ల, కడప వంటి తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 7 డిగ్రీల వరకు పెరిగాయి. విజయవాడ, విశాఖ నగరాల్లో ఎండ తీవ్రతకు బయటకు వెళ్లాలంటేనే జనం భయపడుతున్నారు. ఏసీలు, కూలర్లపైనే ఎక్కువ ఆధారపడుతున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ నెల 18 తర్వాత వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని, దాని ప్రభావంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు.

# భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని పదేపదే అంటున్న ట్రంప్

ఢిల్లి : భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 23 సార్లు చెప్పారని, రానున్న శీతాకాల సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అంశంపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేశారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే కారణమని డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెబుతున్నారు. ఈ నెల 21న పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో కాంగ్రెస్ అధికార పార్టీపై ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. "భారత్-పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. ఇప్పటికి 23 సార్లు ఆయన ఆ మాట చెప్పారు. రానున్న శీతాకాల సమావేశంలో రాజ్యసభ, లోక్‌సభలలో ప్రధానమంత్రి దీనిపై సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకోవాలనుకుంటున్నారు" అని జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# రేవంత్‌లా దొంగలు, లంగలు... కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు!

ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు.

తెలివిలేక కాళేశ్వరాన్ని కూలేశ్వరం...

మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటున్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. 'ఏం చేస్తారో చేసుకోండి%ా% నన్ను కోసుకు తింటారా' అంటూ సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు.

మాకు ఇష్టం లేదు...

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రాజకీయాల్లో తిట్లు వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

# ముగిసిన సీఎంల భేటీ.. మంత్రి నిమ్మల కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



న్యూఢిల్లీ, జులై 16: తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు న్యూఢిల్లీలో విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే టెలిమెట్రీ ఏర్పాటుకు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం బుధవారం న్యూఢిల్లీలో జరిగింది. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం. అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్టల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# మరో 2 వేల మందికి ఇళ్ల పట్టాలు - పేదలకు టిడ్కోఇళ్లు ఇచ్చేందుకు ప్రణాళికలు'

మొదటి పేజి తరువాయి



మరో 2 వేలమందికి ఆగస్టు నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్? అధికారులను ఆదేశించారు. మంగళగిరి పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు. గతంలో 3 వేల మందికి సుమారు వెయ్యి కోట్ల విలువైన ఇళ్ల పట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2 వేలు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని లోకేశ్? తెలిపారు.సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు: ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్య తీసుకోవాలని సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రిటైనింగ్‌వాల్‌తోపాటు పార్కు నిర్మాణం: వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయాలని మంత్రి నారా లోకేశ్? దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ పునర్మిర్మాణ పనులను సెప్టెంబర్?లోగా పూర్తి చేయాలన్నారు. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. నారా లోకేశ్? ప్రజాదర్బార్: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్? ఉండవల్లి నివాసంలో ఉదయం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేశ్?ను తమ కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. వ్యాపారంలో వాటా ఇస్తానంటూ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కర రెడ్డి 1.77 కోట్ల రూపాయల మేర మోసం చేశాడని విష్ణు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో గత 19 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న 2,400 మందికి హెచ్ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తొలగించిన వితంతు పెన్షన్?ను పునరుద్ధరించాలని మంగమ్మ విజ్ఞప్తి చేశారు. మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని వెంకట్రావు అనే వ్యక్తి మంత్రి నారా లోకేశ్?ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి లోకేశ్, వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

# సీఎంల భేటీ వేళ.. సీమపై విషం చిమ్మిన జగన్

మొదటి పేజి తరువాయి



వైఎస్ జగన్ సూటిగా ప్రశ్నించారు. కేంద్ర మంత్రితో ఇరు రాష్ట్రాల సీఎంలు సమావేశమైన వేళ.. వైఎస్ జగన్ ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లు వెత్తుతోన్నాయి. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ వాదనలకు బలం చేకూర్చేలా వైఎస్ జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తమవుతుంది. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పోలవరం - బనకచర్ల అవసరమని ఏపీ ప్రభుత్వ ఇప్పటికే వాదిస్తున్న సంగతి తెలిసిందే. గతంలో హంద్రీ - నీవాను గాలికొదిలేసి సీమకు వైఎస్ జగన్ అన్యాయం చేసిన విషయం విదితమే. ప్రస్తుతం పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌కు పురిట్లోనే అడ్డంకులు కల్పించేలా వైఎస్ జగన్ పన్నాగాలు పన్నుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు వైఎస్ జగన్ వ్యాఖ్యలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం విజయవాడలో స్పందించారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ అంశంలో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లపై కూటమి ఎంత చేస్తుందో చూడాలని ప్రజలకు ఆయన సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడడం తమ పని అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయని మీరు ఇప్పటి నుంచే కలలు కంటున్నారన్నారు. గుడ్ గవర్నెన్స్, అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్, వెల్ఫేర్, అభివృద్ధి.. ప్రభుత్వ విధానమన్నారు. ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రెస్ మీట్లు చూసి ఆయన్నానాన్ని పెంచుకోవాల్నారు. సమాజంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉండాలి..ప్రజలు 5 సంవత్సరాలకు సరిపడే తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. గుంతలు కూడా పూడ్చలేని ముఖ్యమంత్రి ఎలక్షన్ వాగ్దానాలు గురించి మాట్లాడుతారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. మద్యపాన నిషేధం అన్నారు..అమ్మవడి ఎప్పుడూ ప్రారంభించారని ప్రశ్నించారు. సమయం పట్టినా అన్ని హామీలను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఫ్రీ గ్యాస్ జగన్‌కు రాలేదని అందరికీ రాలేదని అనుకుంటే ఎలా అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఇచ్ఛాపురంలో దీపం 2 పథకాన్ని ప్రారంభించామని.. తెల్లరేషన్ కార్డులు ఉన్నవార ందరికీ ఇచ్చామన్నారు. ప్రజలు పక్షాన రైతులు పక్షాన మాట్లాడుతున్నామన్నా.. మీరు రూ. 1,670 కోట్లు ధాన్యం బకాయిలు ఎందుకు వదిలి వెళ్లిపోయారంటూ వైఎస్ జగన్‌ను ఆయన నిలదీశారు. రూ. 12,857 కోట్లు ధాన్యం కొనుగోలు చేశామని.. అందుకోసం రూ. 12000 కోట్లు 24 గంటల్లో రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. మీలా రైతులకు నరకం చూపలేదని.. మీ హయంలో క్రాప్ హాలిడే గోదావరి జిల్లాల్లో ప్రకటించారని గుర్తు చేశారు.

## జాగ్రత్త పడండి.. రేవంత్ సర్కార్‌కు కవిత సూచన!



ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు.

### రాజ్యాంగ సవరణ చేయాలి..!

సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారు

### జాగ్రత్త పడాలి..!

గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ గారు ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

## కాళేశ్వరం అవినీతి ఇంజినీర్లకు ఇక చుక్కలే.. ఈడీ విచారణకు సిద్ధం..




రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టుబడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు.

### థాయ్‌లాండ్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్

ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ప్లాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టుబడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది.

### కాళేశ్వరం ప్రాజెక్టు

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది.

# సంపాదకీయం

## మోదీ వారసుడిపై చర్చ అవసరమా?

డెబ్బైతొమ్మిదేళ్ల ట్రంప్ ఉదయాన్నే ఏ ట్వీట్ చేస్తారా అని ప్రపంచమంతా ఎదురు చూస్తుందని, కొద్ది పదాల్లో ఆయన వెల్లడించే అభిప్రాయాలు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు, ప్రభుత్వాల విధానాలనూ ప్రభావితం చేస్తున్నాయని విదేశాంగ వ్యవహారాల నిపుణుడు ఒకరు వ్యాఖ్యానించారు. పెద్ద నోట్ల రద్దును ప్రకటించి అరగంటలో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసిన, వ్యవస్థలపై పట్టుబిగించిన నరేంద్రమోదీకి వచ్చే సెప్టెంబర్‌లో 75 ఏళ్లు నిండనున్నాయి. పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా కనిపించే మోదీ గురించి తెలియని భారతీయుడు ఇప్పుడు ఈ దేశంలో ఎక్కడా ఉండడు. అయిదుసార్లు రష్యా అధ్యక్షుడుగా గెలిచిన 74 ఏళ్ల పుతిన్ వర్తమాన ప్రపంచ శక్తిమంతమైన నాయకుల్లో ఒకరు. 75 సంవత్సరాలు ఇప్పటికే నిండిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇవాళ క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వ విధానాలే దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దుతాయని, 70 సంవత్సరాల వయసులో ప్రధాని అయిన పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయాలని నిర్ణయించకపోతే ఇవాళ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తూ ఉండేది కాదని మంగళవారం చంద్రబాబు ఢిల్లీలో పీవీ స్మారకోపన్యాసం వెలువరిస్తూ చెప్పారు. దేశ రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేందుకు నాయకుల వయసుతో నిమిత్తం ఉండదని, ప్రజల అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగా నాయకులు క్రియాశీలంగా ఉన్నంతకాలం వారు తమ రాజకీయ జీవితంలో కొనసాగుతూనే ఉంటారని చెప్పేందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రజా జీవనంలో ఉన్నవారు 75 సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఇతరులకు అవకాశం కల్పించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ ఇటీవల అన్నమాటలు తీవ్ర చర్చను ఎందుకు ప్రేరేపిస్తున్నాయి? రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అంటే బీజేపీ మాతృసంస్థ. బీజేపీలో ఉన్న అగ్రనాయకులంతా 'సంఘ్' నుంచి వచ్చినవారే. 'ఒక్కసారి స్వయం సేవకుడైతే జీవితాంతం స్వయం సేవకుడే' అని దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి సగర్వంగా ప్రకటించారు. గత ఏప్రిల్ తుదినాళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాగపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లినప్పుడు స్వయం సేవకులను ఉద్దేశించి మాట్లాడుతూ 'మనం..' అనే పదాన్ని ఉపయోగించారు. తాను స్వయం సేవకుడిని కాదని మోదీ ఎప్పుడూ అనలేదు.ఇంతకూ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై చర్చిస్తున్నది ఎవరు అన్నది ప్రధానం. భాగవత్ అలా ప్రకటించగానే కాంగ్రెస్ నేతలు సంబరపడిపోయారు. తన మనుగడకు మోదీ ఎంత ప్రమాదకరమో కాంగ్రెస్ భావిస్తున్నందువల్లే ఆ పార్టీ నాయకులు సంబరాన్ని ప్రకటించా రనడంలో అతిశయోక్తి లేదు. 2014లో మోదీ ప్రధానిగా ఎన్నికైనప్పటి నుంచీ కాంగ్రెస్ జీవన్మరణ సంఘర్షణ చేస్తూనే ఉన్నది. ఒకో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోతూ వస్తోంది. మోదీని ఢీకొనడానికి బలమైన రాజకీయ కార్యాచరణ ఎలా నిర్మించాలా అన్న విషయం కాంగ్రెస్ నేతలకు అంతుపట్టడం లేదు. మోదీనే కాదు, ఆయన మూలంగా విస్తరిస్తోన్న భావజాలాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ భావజాలం కాంగ్రెస్ కానీ, ఇతర ప్రతిపక్షాలు కానీ, వామపక్ష మేధావులు కానీ ఇంకా సమకూర్చుకోవాల్సి ఉన్నది. అందువల్ల తాము ఓడించలేని మోదీని సంఘ్ పరివార్ పక్కకు తప్పిస్తుందని ఆశపడడంలో అర్థం లేదు. మోదీ ఉన్నా, లేకపోయినా మోదీ ఒక మహాశక్తిగా రూపొందడానికి కారణమైన భావజాలాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు శక్తులు ఎలా ఎదుర్కోగలవా అని సామాజిక విశ్లేషకులు ఆలోచిస్తున్నారు. 82 ఏళ్లు నిండిన మల్లికార్జున ఖర్గేని పార్టీ అధ్యక్షుడుగా, 78 ఏళ్ల వయసులో సోనియాను రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగిస్తున్న కాంగ్రెస్ ఇతర పార్టీల నేతల వయసు గురించి మాట్లాడడం అసమంజసంగానే ఉంటుంది. మోదీ స్వయం సేవకుడే. అంతమాత్రాన మోహన్ భాగవత్ వ్యక్తం చేసిన అభిప్రాయం మోదీకి కూడా వర్తిస్తుందని అనడానికి వీల్లేదు. బహుశా, భాగవత్ స్వయంగా తన గురించి ఈ అభిప్రాయం వ్యక్తం చేసి ఉండవచ్చు. ఆయనకు కూడా సెప్టెంబర్‌లోనే 75 ఏళ్లు పూర్తి కానున్నాయి. గత ఏప్రిల్‌లో మోదీ నాగపూర్‌కు వెళ్లినప్పుడు ఆయనను పదవీ విరమణ చేయమని సంఘ్ అడిగిందని శివసేన నేత సంజయ్ రౌత్ చెప్పారు. మోదీ త్వరలో పదవీవిరమణ చేస్తారని, అమిత్ షాకు అధికారం అప్పజెబుతారని గత ఏడాది ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ఊహాగానం చేశారు. అసలు బీజేపీ వ్యవహారాలపై మాట్లాడే హక్కు వారికేమున్నది? ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే కేజ్రీవాల్, సంజయ్ రౌత్ వ్యాఖ్యానించినప్పుడు అమిత్ షా, దేవేంద్ర ఫడణవీస్ వంటి నేతలు వెంటనే ఖండించారు. 75 సంవత్సరాలు దాటినంత మాత్రాన మోదీ పదవీవిరమణ చేయాలన్న నిబంధన ఏమీ లేదని వారు స్పష్టం చేశారు. గమనార్హమేమిటంటే మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందిస్తూ మోదీని సంఘ్ ఇంటికి పంపాలనుకుంటున్నదని వ్యాఖ్యానిస్తే బీజేపీ నేతలు ఎవరూ మాట్లాడలేదు. అంతా నీరవ నిశ్శబ్దం నెలకొన్నది. అయినప్పటికీ భాగవత్ వ్యాఖ్యలు మోదీకి వర్తిస్తాయని చెప్పేందుకు వీల్లేదు. ఎందుకంటే సంఘ్ పెద్దల వ్యాఖ్యలపై బీజేపీ నేతెలు ఎవరూ వ్యాఖ్యానించే అవకాశం ఏ మాత్రం లేదు. ఇది సంఘ్ లోనూ, పార్టీలోనూ అందరూ పాటించే క్రమశిక్షణ. సంఘ్ పెద్దలు ఏ వ్యాఖ్యలు చేసినా అది తమ అంతర్గత వ్యవహారమని వారు భావిస్తారు. అంతేకాదు, మోదీ పది సంవత్సరాలకు పైగా అధికారంలో ఉన్నా, బీజేపీలో ఎక్కడా ఆయనకు వ్యతిరేకంగా రణ గొణ ధ్వనులు వినిపించలేదు. మోదీ తీసుకున్న ప్రతి నిర్ణయాన్నీ బీజేపీ నేతలు ఆమోదించారు. 75 సంవత్సరాలు దాటాయన్న పేరుతో ఆడ్వాణీ, మురళీమనోహర్ జోషి వంటి వారిని మార్గదర్శక మండలిలో చేర్చినా

# ఇకనైనా చైనా మారేనా?

గల్వాన్ లోయలో భారత, చైనాల మధ్య ఘర్షణలు జరిగిన అయిదేళ్లకు మన విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన సందర్భంగా ఆయన మంగళవారం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను ఇతర దేశాల విదేశాంగమంత్రులతోపాటు కలవటమేకాక, చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో ముందు రోజు భేటీ అయ్యారు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో కూడా విడిగా భేటీ అయ్యారు. ఇరుగుపొరుగన్నాక సమస్యలు రావటం సహజం. అందునా చైనా వంటి దేశం పొరుగున వుంటే ఇవి మరింత క్లిష్టం కావటం, అవి ఘర్షణలుగా రూపాంతరం చెందటంలో ఆశ్చర్యం లేదు. సరిహద్దుల్లో ఎవరి భూభాగం ఎంతవరకూ వుందన్న అంశంలో మాత్రమే కాదు... పాకిస్తాన్‌తో మనకు సమస్య తలెత్తినప్పుడల్లా ఆ దేశాన్ని నెత్తిన పెట్టుకోవటం చైనాకు అలవాటైంది. ఉగ్రవాద దాడులకు కారణమైన సంస్థల్ని, ఉగ్రవాదుల్ని నిషేధ జాబితాలో చేర్చాలని భద్రతా మండలిలో కోరినప్పుడల్లా చైనా మోకాలడ్డుతోంది. ఇలాంటి సమస్యలెన్ని వున్నా సామర స్య వాతావరణంలో చర్చించుకుని పరిష్కరించుకోవటమే విజ్ఞత. అందుకే అయిదేళ్ల జాప్యం తర్వాతైనా ఈ పరిణామం చోటుచేసుకోవటం హర్షించదగ్గది. నిరుడు అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కలుసుకున్నారు. ఉభయ దేశాల సంబంధాలనూ మళ్లీ పూర్వ స్థితికి తీసుకెళ్లాలని ఆ సమావేశంలో నిర్ణయించు కున్నారు. అటు తర్వాత మధ్య మధ్యలో చైనా వ్యవహార శైలివల్ల ఇబ్బందులేర్పడినా ఇరు దేశాల మధ్య సంబంధాలూ ఎంతో కొంత మెరుగయ్యాయని చెప్పాలి. సరిహద్దుల్లోని డెమ్‌చోక్,డెస్పాంగ్ ప్రాంతాల్లో సైన్యాలను వెనక్కి పిలవాలని ఇరు దేశాలూ నిరుడు అక్టోబర్‌లో నిర్ణయించ టంతో పరిస్థితుల్లో గణనీయంగా మార్పు వచ్చింది. కానీ మొన్న ఏప్రిల్‌లో హఠాత్తుగా విద్యుత్ వాహనాల తయారీలో, ఏఐ సహా అధునాతన సాంకేతికతల్లో తోడ్పడే అత్యంత కీలక ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) ఒడంబడిక ప్రకారం ఇది సరైంది కాదని మన దేశం చెబుతూ వచ్చింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటానికి కూడా ఇలాంటి ఆంక్షలు ప్రతిబంధ కమవుతాయి. ఈ సంబంధాలు మెరుగుపడటం, అభివృద్ధి చెందటం అంత సులభంగా సాధ్య పడలేదని, జాగ్రత్తగా వ్యవహరించి దీన్ని సుస్థిరపరుచుకోవాల్సిన అవసరం వున్నదని చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ అన్నట్టు అక్కడి మీడియా తెలిపింది. ఈ విషయంలో చైనా నిజంగా చిత్తశుద్ధి ప్రదర్శిస్తే, కీలక ఖనిజాల ఎగుమతులపై వున్న నిషేధాన్ని తొలగిస్తే ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయి. ప్రపంచంలో రెండూ అతి పెద్ద మార్కెట్లు. కానీ వృథా వివాదాల కారణంగా వాటిని వినియోగించుకోలేని నిస్సహాయత రెండు దేశాలనూ ఆవరిస్తోంది. ఈ ఏడాది చివరిలో ఎస్‌సీఓ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు చైనాలో జరగబోతోంది. దానికి ప్రధాని నరేంద్ర మోదీ వెళు _న్నారు. కనుక ఈలోగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచు



కోవటానికి కృషి చేయాల్సి వుంది. కశ్మీర్‌లోని పెహల్గాంలో పాకిస్తాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు దాడిచేయటం, అనంతరం 'ఆపరేషన్ సిందూర్'తో మన దేశం గట్టిగా జవాబీయటం వంటి పరిణామాల్లో చైనా, పాకిస్తాన్ వైపే నిలబడింది. ఇక దలైలామా వారసుడి నిర్ణయం తమ అంతర్గత వ్యవహారమంటూ చైనా వాదిస్తోంది. గత నెలలో బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లతో కలిసి చైనా త్రైపాక్షిక సమావేశం నిర్వహించటాన్ని కూడా సాధారణ విషయంగా పరిగణించటానికి వీల్లేదు. ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యతేమీ లేదని బంగ్లాదేశ్ చెప్పినా, పాకిస్తాన్ మాత్రం భవిష్యత్తు త్రైపాక్షిక సమావేశాలకు ఇది ఆరంభమని ప్రకటించింది. ఇదిగాక అమెరికాలో ట్రంప్ ఆగమనం తర్వాత ఆ దేశం బంగ్లాదేశ్ వ్యవహారాల్లో ఏ పాత్ర పోషిస్తుందనేది ఇంకా అస్పష్టంగా వుంది. చైనాకు వ్యతిరేకంగా ఇండో%-%పసిఫిక్ ప్రాంతంలో మనతో కలిసి కూటమి కట్టిన అమెరికా, దానిపై కూడా తన వైఖరేమిటని చెప్పటం లేదు. తన మనసులోని మాట చెప్పకుండా ఈ మధ్య జపాన్, ఆస్ట్రేలియాలతో జరిపిన సమావేశంలో తైవాన్ విషయంలో చైనా దూకుడు నిర్ణయం తీసుకుంటే మీ చర్యలెలావుంటాయంటూ ట్రంప్ ఆరా తీశారు. అమెరికా ఏం చేస్తుందో, ఏ విషయంలో ఎలా వ్యవహరిస్తుందో తెలియకుండా హామీ ఇవ్వటానికి రెండు దేశాలూ నిరాకరించాయి. ఆస్ట్రేలియా అయితే నేరుగానే అది తన సమస్య కాదన్నట్టు మాట్లాడింది. కనుక స్వీయ ప్రయోజనాల రీత్యా చైనా విషయంలో మనం కూడా ఆచితూచి అడుగేయక తప్పదు. అయితే మన భద్రత విషయంలో రాజీ పడాల్సిన పనిలేదు. ఎస్‌సీఓలో మంగళవారం మాట్లాడిన జైశంకర్ నిర్మొహమాటంగానే మన వైఖరేమిటో చెప్పారు. ఉగ్రవాదం, వేర్పాటు వాదం, తీవ్రవాదం అనే మూడు దుష్టశక్తులతో పోరాడాల్సి వుంటుందని ఆయన ప్రకటించారు. పెహల్గాం దాడి జమ్మూ కశ్మీర్ పర్యాటకాన్ని దెబ్బతీసేందుకు జరిగిన కుట్రని చెప్పటంతోపాటు ఎస్-సీఓ తన ప్రకటిత లక్ష్యాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్‌సీఓకు నేతృత్వం వహిస్తూ దాని లక్ష్యాలకు భిన్నంగా పాకిస్తాన్‌కు మద్దతీయటం సరికాదని చైనా గుర్తించక తప్పదు. స్నేహ సంబంధాలుంటే వాటిని పెంపొందించుకోవటానికి ఇతరేతర మార్గాలున్నాయి. అంతేతప్ప పాక్ తప్పులన్నిటినీ భుజాన మోసుకెళ్లటం తన ఎదుగుదలకు కూడా చేటు తెస్తుందని చైనా గుర్తించాలి.

# నీట్, యూపీఎస్సీలలో ఓటమి..

# ఇవాళ రోల్స్ రాయిస్‌లో రూ. 72 లక్షల..

వరుస ఓటములు కొందరిని కుంగదీసి ఏమి చేయలేని స్థితికి చేరుస్తాయి. కొందరికి అవి మరింతగా బలంగా పుంజుకోవడానికి దోహదపడి..ఎవ్వరూ ఊహించనంత స్థాయికి చేరుస్తాయి. గెలవాలన్న దృఢ సంకల్పం, వెనక్కి తగ్గని పట్టుదల ఉన్నవారే ఫెయిల్ అనే పదానికి సరైన అర్థం ఇచ్చేలా గెలిచి చూపిస్తారు. అలాంటి ఘనతనే సాధించింది ఈ కర్ణాటక అమ్మాయి. అంతేగాదు చిన్న వయసులోనే యూకే ఆధారిత విమానాయన దిగ్గజం రోల్స్ రాయిస్‌లో భారీ వేతనంతో పనిచేసే అవకాశాన్ని అందుకుని శెభాష్ అనిపించుకుంది. కర్ణాటకలోని తీర్థహల్లి తాలూకాలోని కోడూరుకి చెంఇన రీతూపర్ణ సెయింట్ ఆగ్నెస్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసి, నీట్ ద్వారా ప్రభుత్వ ఎంబీబీఎస్ సీటు సంపాదించాలనుకుంది. అందులో విఫలమవ్వడంతో తీవ్రంగా నిరుత్సాహపడింది. డాక్టర్ కావాలన్నది ఆమె కల..కానీ అది చూస్తుండగానే ఆవిరైపోయింది. సరిగ్గా ఆ సమయంలో రీతూపర్ణ తండ్రి ఆమెను ఇంజనీరింగ్ వైపుకి వెళ్లమని సూచించారు. అలా ఆమె 2022లో మంగళూరులోని సహ్యాద్రి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ లో సెట్ ద్వార్ అడ్మిషన్ పొంది ఇంజనీరింగ్ కోర్సులో జాయిన్ అయ్యింది. కాలేజ్ మొదటి రోజు నుంచే శ్రద్ధగా చదవడం మొదలు పెట్టింది. అలా ఆమె ఆటోమేషన్ పట్ల ఆకర్షితురాలై రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ ఇంజనీరింగ్ వైపుకి వెళ్లింది. తన సీనియర్ విద్యార్థుల నుంచి ప్రేరణ పొంది..ప్రభావవంతమైన ప్రాజెక్టులను రూపొందించడం ప్రారంభించింది.

### రోబోలు నిర్మించడం..పతకాలు గెలుపొందడం..

తన బృందంతో కలిసి రితుపర్ణ వక్క రైతుల కోసం రోబోటక్ స్ప్రేయర్ హార్వెస్టర్‌ని నిర్మించింది. గోవాలో జరిగిన అంతర్జాతీయ ఇనెక్స్‌లో జరిగిన పోటీలో ఈ రోబోలిక్ స్ప్రేయర్ బంగారం, వెండి పతకాలను గెలుచుకుంది. ఆ పరిజ్ఞానమే తనకు నిట్‌కే సూరత్కల్‌లో రోబోటిక్ సర్జరీపై పరిశోధన చేసేందుకు దోహదపడింది. దక్షిణ కన్నడ డిప్యూటీ కమిషనర్ ముల్లై ముహిలన్ ఎంపీతో నేరుగా సంభాషించి, ఘన ?వ్యర్థాల నిర్వహణ కోసం మొబైల్ యాప్‌ని డెవలప్ చేయడంలో సహాయపడింది.

### మంచి గుర్తింపు కోసం..





తన పరిజ్ఞానంతో మంచి గుర్తింపు తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో రీతూపర్ణ ఇంటర్న్‌షిప్ కోసం రోల్స్ రాయిస్‌ను సంప్రదించింది. కంపెనీ ప్రారంభంలోనే ఆమె అవకాశాలను తోసిపుచ్చింది. అలా ఒ?క నెలలో కేటాయించిన పనిని కూడా పూర్తి చేయలేకపోయింది రీతూపర్ణ. దాంతో ఒక్క ఛాన్స్ అంటూ ఒక్క నెల గడువుతో పూర్తి చేసే మరో సవాలుని తీసుకోవాల్సి వచ్చింది. అయితే దానిని ఆమె కేవలం ఒక వారంలోనే పూర్తి చేసింది. రీతూ సామర్థ్యం చూసి ఇంప్రెస్ అయిన రోల్స్ రాయిస్ మరో అసైన్‌మెంట్ ఇచ్చింది. అలా ఎనిమిది నెలలు కష్టతరమైన ప్రాజెక్టులు, ఇంటర్వ్యూలతో గడిచిపోయింది. చెప్పాలంటే తన ఆరవ సెమిస్టర్‌లో కాలేజ్‌కి డుమ్మా కొట్టి మరీ యూకే వర్క్‌షిప్స్‌లో పనిచేసింది. అలా డిసెంబర్ 2024 నాటికి 39.6 లక్ష ప్రీ ప్లేసమెంట్ ఆఫర్ అందుకుంది. ఇక ఏప్రిల్ 2025 నాటికి తన పనితీరుతో రూ. 72.3 లక్షలకు వేతన ఆఫర్‌ని అందుకుంది.

### అమెరికాకు వెళ్లనుంది..

రీతూపర్ణ తన ఏడో సెమిస్టర్ పూర్తి చేసిన తదనంతరమే రోల్స్ రాయిస్‌లో పూర్తి సమయం పనిచేసేందుకు యూఎస్‌ఏలోని టెక్సాస్‌కు వెళ్లనుంది. అక్కడ ఆమె జెట్ ఇంజిన్ తయారీ యూనిట్‌లో పనిచేయనుంది. ఆమె ఈ కంపెనీలోకి ప్రాబ్లం సొల్యూషన్ అనే ప్రతిష్టాత్మక డీసీ ఫెలోషిఫ్ ప్రోగామ్ ద్వారా ఎంపికైంది. ఆమె తోపాటు కన్నడ నుంచి సుమారు 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కాగా ఆమె డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ లారెన్స్ జోసెఫ్ ఫెర్నాండెజ్ రీతూపర్ణ విజయాన్ని కళాశాలకు గర్వకారణమైన క్షణంగా అభివర్ణించడమే గాక ఔత్సాహిక యువ ఇంజనీర్లకు ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. చివరగా రీతూపర్ణ మాట్లాడుతూ.."ఇటీవల యువత చాలా పెద్ద కలలు కంటున్నారు గానీ 50% మాత్రమే ఔట్‌పుట్ ఇస్తున్నారు. కానీ విజయం సాధించాలంటే 200% ఔట్‌పుట్ ఇవ్వాలి. దృఢ సంకల్పంతో ఉంటూ మూలాల్ని మర్చిపోకూడదు. అప్పుడే గెలుపు తీరాన్ని అందుకోగలమని చెబుతోంది." రీతూపర్ణ.

# స్థానిక ఎన్నికల్లో త్రిముఖ పోరు.. గెలిచేది ఎవరు?

తెలంగాణలో స్థానిక సమరానికి త్వరలోనే నగారా మోగనుంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం వేగంగా మారుతున్న వేళ, ఈ ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలకు అగ్నిపరీక్షగా మారాయి. పదేళ్ల అధికారాన్ని కోల్పోయి పూర్వవైభవం కోసం పరితపిస్తున్న బీఆర్ఎస్, అధికారంలో ఉన్నా కాసింత ప్రజా వ్యతిరేకతను సహజంగానే ఎదుర్కొంటున్న కాంగ్రెస్, కేంద్రంలో కొండంత బలమున్నా రాష్ట్రంలో పునాదుల కోసం పాకులాడుతున్న బీజేపీ.. ఈ మూడు శక్తుల మధ్య జరగబోయేది కేవలం ఎన్నిక కాదు, రాజకీయ కురుక్షేత్రం!


అందమంటే తెల్ల చర్మం కాదు..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో లాగే, తెలంగాణలో స్థానిక ఎన్నికలు కూడా హోరాహోరీగా జరగనున్నాయి. చావో రేవో అనేది తేలిపోనున్న ఈ మహా సంగ్రామంలో ఎవరి వ్యూహం ఏ స్థాయిలో ఫలిస్తుంది? ప్రజల నాడి ఎటువైపు ఉంది? అం తిమంగా స్థానిక సామ్రాజ్యాన్ని శాసించేది ఎవరో చూద్దాం..

పెట్టుబడి మోసాలతో జాగ్రత్త!

కేసీఆర్ చాణక్యం వర్సెస్ అంతర్గత కుంపట్లు

పదేళ్ల పాటు తెలంగాణను ఏకఛత్రాధిపత్యంగా ఏలిన గులాబీ దళం, అధికారం కోల్పోయాక తీవ్ర గందరగోళంలో చిక్కుకుంది. పార్టీలో వర్గపోరు తారస్థాయికి చేరిందని, కవిత లేఖ ఎపిసోడ్ వంటివి ఆ లొసుగులను బజారుకీడ్చాయని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ అంతర్గత కుమ్ములాటలు పార్టీని కోలుకోలేని దెబ్బతీస్తాయని ప్రత్యర్థులు భావిస్తుండగా, సరిగ్గా ఇక్కడే అధినేత కేసీఆర్ తనదైన చాణక్యం ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన గనుక పూర్తిస్థాయిలో రంగంలోకి దిగితే, సెంటి మెంట్‌తో పాటు, పాత సంక్షేమ పథకాల జ్ఞాపకాలతో బీఆర్ఎస్ ఓటు బ్యాంకు తిరిగి పుంజుకునే అవకాశం ఉంది. అధికార కాంగ్రెస్‌పై నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలుచుకోవాలని




బీఆర్ఎస్ వేస్తున్న ప్రతి అడుగు ఉత్కంఠ రేపుతోంది. అయితే, సొంత ఇంటిని చక్కదిద్దుకోకుండా రణరంగంలోకి దూకితే ఫలితం ఎలా ఉంటుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

పార్లమెంట్‌లో మేధో మథన సమావేశాలు జరపాలి!

అధికారం అండ.. కలిసి వస్తుందా?

అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అసలు సవాళ్లు మొదలయ్యాయి. ముఖ్యంగా, రైతు భరోసా, రుణమాఫీ వంటి మెగా హామీల అమలులో జాప్యం జరగడం అనేది రైతన్నలలో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ఇది స్థానిక ఎన్నికల్లో గ్రామీణ ఓటు బ్యాంకుకు గండి కొట్టే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మార్క్ దూకుడుతో వేల ఉద్యోగ నియామకాలు చేపట్టడం ద్వారా నిరుద్యోగ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తు న్నారు. ఈ పాజిటివ్ వైబ్‌ను ఆయన ఎంతవరకు ఓట్లుగా మలుచుకోగలరు? మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పథకాలు, అధికార బలం కాంగ్రెస్‌కు శ్రీరామరక్షగా నిలుస్తాయా? లేక హామీల వైఫల్యం చివరకు శాపంగా మారుతుందా? అనేది చర్చనీయాంశం. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రయాణం కత్తిమీద సాములాగే కనిపిస్తోంది. అయితే అధికారంలో ఉండటం ఆ పార్టీకి కలిసి వచ్చే అంశం. ఇది స్థానిక ఎన్నికల్లో చాలాసార్లు రుజువైంది కూడా. ఇక గ్రామానికి నిధులు రావాలంటే, పనులు కావాలంటే అధికార అభ్యర్థులను గెలిపించడం మంచిదనే అభిప్రాయం సాధా రణంగా గ్రామీణ ప్రజల్లో ఉంటుంది. ఇది అధికార పార్టీకి తప్పకుండా ప్రయోజనం చేకూరుస్తుంది.

ఆ రజక శిల్పి ఔదార్యం.. ప్రపంచానికి ఆదర్శం

కొత్త అధ్యక్షుడికి.. కఠిన సవాలే!

"ఢిల్లీలో మనదే హవా, గల్లీలో మనమెందుకు తక్కువ?" అన్నట్లుగా బీజేపీ పరిస్థితి ఉంది. కేంద్రంలో తిరుగులేని శక్తిగా ఉన్నా, రాష్ట్రంలో మాత్రం ఆశించిన స్థాయిలో పుంజుకో లేకపోతోంది. నిత్యావసరాల ధరల మంట, పెట్రోల్ బాదుడు వంటివి ప్రజలలో బీజేపీపై తీవ్ర వ్యతిరేకతను పెంచుతున్నాయి. దీనికి తోడు, పార్టీలో "బయటకు ఐక్యత రాగం, లోపల వర్గాల కుంపటి" అన్న చందంగా పరిస్థితి తయారైంది. తెలంగాణ బీజేపీకి ఇటీవలే ఎంపికయిన కొత్త అధ్యక్షుడు రాంచందర్ రావుకు ఇది ఒక రకంగా కఠిన సవాలే.. అయితే, బలమైన క్యాడర్ ఉన్న కొన్ని ప్రాంతాలు, హిందూత్వ కార్డు, ఆపరేషన్ సిందూర్, మోడీ ఇమేజ్‌తో ఎన్నికల్లో గట్టెక్కాలని భారతీయ జనతా పార్టీ గట్టిగా ప్రయత్నిస్తోంది. కానీ, స్థానిక సమస్యలపై పోరాడకుండా, కేవలం జాతీయ అంశాలతో స్థానిక ఎన్నికల్లో నెగ్గుకు రావడం సాధ్యమేనా?

ఈ ఎన్నికలు.. జీవన్మరణ సమస్య!

ఈ స్థానిక ఎన్నికల్లో త్రిముఖ సంగ్రామం హోరాహోరీగా సాగడం ఖాయం. బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకోవడానికి, కాంగ్రెస్ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి, బీజేపీ భవిష్యత్తుకు పునాది వేసుకోవడానికి ఈ ఎన్నికలను జీవన్మరణ సమస్యగా చూస్తున్నాయి. పార్టీల వ్యూహాలు, నేతల మాటల గారడీ ఎలా ఉన్నా, అంతిమంగా ప్రజా తీర్పే శిరోధార్యం. ఈ స్థానిక సమరం, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఒక సెమీ ఫైనల్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ రాజకీయ భవిష్యత్తును నిర్దేశించే ఈ కురుక్షేత్రంలో విజేత ఎవరో తేలాలంటే, ఫలితాల వరకు వేచి చూడాల్సిందే!

# టైలర్ గా మారిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**లోటు బడ్జెట్ లో ఉన్నా.. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నారు**

**వైసీపీ ప్రభుత్వంలో కోర్టుకు వెళ్లి పింఛన్లు ఇప్పించాం.. పరిటాల సునీత**

**చెన్నేకొత్తపల్లి మండలం, వెంకటంపల్లి సుపరిపాలనలో పరిటాల సునీత**



రాప్తాడు : రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామంలో ఆమె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అలాగే గ్రామంలో సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాల వలన ఎవరికైనా పథకాలు అందకపోతే వాటిని వెంటనే పరిశీలించి.. పథకాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు గ్రామంలో అందరితో కలిసిపోయి వారి కష్ట, సుఖాలు తెలుసుకున్నారు. అనారోగ్యానికి గురిఅయిన మాజీ జడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి గారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఒక మహిళ కుట్టు మిషన్ మీద ఉండగా..ఎమ్మెల్యే సునీత కుట్టు మిషన్ ద్వారా దుస్తులు కుట్టి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ రెడ్డి లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారన్నారు. అలాంటి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల విషయంలో



ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అవన్నీ అమలు చేస్తారా లేదా అన్న ఆందోళన తమకు కూడా కల్గిందన్నారు. కానీ ఎన్ని కష్టాలు ఉన్నా.. చెప్పిన మాట ప్రకారం పింఛన్ల పెంపు దగ్గర నుంచి అన్ని హామీలు అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అందిందన్నారు. అందుకే అంతా "దటీజ్ చంద్రబాబు" అని అంటారని సునీత వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అమ్మ ఒడి విషయంలో మాట తప్పారన్నారు. ఇక పింఛన్లు, ఇతర పథకాల విషయంలో టీడీపీకి చెందిన వారని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. కానీ తాము కోర్టుకు వెళ్లి వారికి మొత్తం డబ్బు చెల్లించేలా చేశామన్నారు. వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు

# జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

**జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ఐ.ఎ.ఎస్**




అనంతపురము, : వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారని, కావున జిల్లాలోని అక్రిడిటేషన్లు కలిగి ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ఐ.ఎ.ఎస్ తెలిపారు. 8342-00-120-01-03-001-001, : 2703 0802 003 ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ కార్డు జిరాక్స్, పాత హెల్త్ కార్డ్ జిరాక్స్ కాపీలను నగరంలోని కృషి భవన్, రైతు బజార్ సమీపంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వారి కార్యాలయంలో పనివేళలలో అందజేయాల్సిందిగా వారు తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని తెలిపారు.అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# వచ్చాం.. వెళ్లాం అన్నటు కాదు..

# పార్టీ నాయకులతో పరిటాల శ్రీరామ్

**రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల బూత్ కన్వీనర్లు,**

**కేఎస్ఎస్ ఇన్చార్జిలు ముఖ్య నాయకులతో సమావేశం**



అనంతపురం : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించి.. రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులతో పరిటాల శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. రామగిరి పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో 2మండలాల బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ ఇన్ ఛార్జిలు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. రెండు మండలాలల్లో సుపరిపాలన ఎంత వరకు వచ్చిందన్నది ఆరా తీశారు. కొన్ని చోట్ల 90శాతంకి పైగా పూర్తి చేయడాన్ని అభినందించారు. అయితే ఇది తక్కువ శాతం ఉన్న వారిని వివరాలను పోలింగ్ బూత్ ల వారిగా చర్చించారు. ఎందుకు తక్కువ శాతం ఉంది.. క్షేత్రస్థాయిలో నాయకులు ఎవరు వెళ్లడం లేదన్నది తెలుసుకున్నారు. మనం అధికారంలో ఉన్నప్పుడు మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని.. ఇందులో నిర్లక్షంగా ఉంటే పార్టీ చర్యలు తీసుకోకతప్పదన్నారు. మరికొందరు ఈ కార్యక్రమానికి వచ్చామా వెళ్లామా అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇది సరైంది కాదని.. అసలు ఎవరెవరికి పథకాలు అందాయి.. ఎవరెవరికి అందడం లేదన్నది తెలుసుకోవాలన్నారు. రేషన్ బియ్యం సక్రమంగా అందుతోందా, ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా, అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్రోల్మెంట్ చేసుకున్నారా లేదా అన్న వివరాలు తెలుసుకోవాలన్నారు. ఇలాంటి అనేక అంశాలు తెలుకుంటూ ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా చేయాలని పరిటాల శ్రీరామ్ పార్టీ నాయకులకు సూచించారు..

# ఎందుకు వాదిస్తున్నారు?

వాళ్లిద్దరూ మంచి మిత్రులు. ఒకరు ఆ పార్టీ అయితే, మరొకరు ఈ పార్టీ. ఒకసారి వాళ్ల మధ్య రాజకీయాల ప్రస్తావన వచ్చింది. ఇంకేముంది... మీ నాయకుడు అలా అంటే, మీ నేత ఇలా... అంటూ వాదులాడుకుని కొట్టుకున్నంత పనిచేశారు. మిత్రులు కాస్తా బద్ధ శత్రువులయ్యారు. మరో జిగిరీ దోస్తుల జంట. ఒకరు ఒక నటుడికి అభిమాని అయితే, రెండోవాడు మరో నటుడికి వీరాభిమాని. ఒకసారి మాటల సందర్భంలో నంబర్ వన్ హీరో ఎవరూ అన్న వాదన రాజుకుంది. 'నువ్వెంత' అంటే 'నువ్వెంత' అంటూ కలబడ్డారు. ఎవరి భావాలు, అభిప్రాయాలు, ఆలోచనలు, నమ్మకాలు, విశ్వాసాలు, ఆసక్తులు వాళ్లకి ఉంటాయి. తామే కరెక్ట్ అనుకోవడం మనిషి ప్రవృత్తి. వాటి మీద దాడి జరిగితే అదే వాదం. ఆ వాదం ముదిరితే వివాదమై సంఘర్షణకి దారితీస్తుంది. ఒక వాదన జరిగిందనుకుందాం. మన మాటే కరెక్ట్ కావాలని ఏముంది, ఎదుటివారి మాట ఎందుకు కరెక్ట్ కాకూడదు? దాన్ని ఒప్పుకొంటే పోయేదేముంది? లేదూ... ఎదుటవారి అభిప్రాయంతో ఏకీభవించలేకపోతే ఆ విషయం సున్నితంగా చెప్పొచ్చు. వాదన పెరిగేకొద్దీ అసహనం పెరుగుతుంది. అసహనం పెరిగితే ఆలోచన, విచక్షణ నశిస్తాయి. ఆవేశం రగులుతుంది. మాట తూలుతుంది. వాదనలు ముదిరి ఆవేశపరులంతా రెండు పక్షాలుగా మారి బాహాబాహీకి దిగడం

# ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తాం.. ఎమ్మెల్యే అమిలినేని

**పాఠశాలలో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి**

**విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తాం**

**అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, ఇల్లు**

**మంజూరు చేయిస్తాం**

**ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు**

**అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి**

**పర్యటన.. ఎమ్మెల్యే అమిలినేని**



కళ్యాణదుర్గం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు కంబదూరు మండలం రాంపురం గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్ మండల పార్టీ నాయకులు, గ్రామస్థులు, కార్యకర్తలతో కలిసి పాల్గొనగా గ్రామస్థులు, నాయకులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామస్థులు వినతి మేరకు గ్రామంలో త్వరలోనే ఆర్వో ప్లాంట్ నిర్మించి గ్రామస్థులకు మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు.. పాఠశాలలో ఐదు తరగతులకు కేవలం రెండు భవనాలే ఉన్నాయని ఉపాధ్యాయులు తెలుపగా తాత్కాలికంగా బయట ఉన్న స్థలంలో షెడ్డు నిర్మించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. ఒకే కుటుంబంలో 7 మంది కుమార్తెలు ఉన్నారని తండ్రి చనిపోయారని చెప్పగా అన్ని రకాలుగా ఆదుకుంటామని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళు తుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు..

# వ్యవసాయంలో డ్రోన్ వ్యవస్థను తీసుకొచ్చింది సీఎం చంద్రబాబే

**టెక్నాలజీ సాయంతో వ్యవసాయాన్ని**

**సులభతరం చేస్తున్నారు**

**సబ్సిడీపై డ్రోన్ ను అందజేసిన**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**చెన్నేకొత్తపల్లి కస్తూరిబాలో 1.60కోట్లతో**

**అదనపు గదుల నిర్మాణం ప్రారంభం**

**ప్రభుత్వం అందించే వాటిని సద్వినియోగం**

**చేసుకోవాలి ఎమ్మెల్యే సునీత**





రాప్తాడు : వ్యవసాయంలో డ్రోన్ వ్యవస్థను తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం వారికి డ్రోన్ ను అందజేశారు. వ్యవసాయశాఖ ద్వారా ఐదు మంది రైతులకు సబ్సిడీపై డ్రోన్ ను అందించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా పొలాలకు మందులను పిచికారి చేసే విధానాన్ని స్వయంగా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. దీనిపై రైతులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్డును కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారని.. అందులో భాగంగా డ్రోన్ ను తీసుకొచ్చారన్నారు. కూలీల ఖర్చును, సమయాన్ని, మందుల వేస్టేజిని తగ్గించేందుకు ఈడ్రోన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 10లక్షలు విలువ చేసే ఈ పరికరాన్ని ఐదు మంది రైతులకు కలిపి అందిస్తున్నట్టు చెప్పారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీనే 8లక్షలు ఉంటుందని.. మిగిలిన 2లక్షలు బ్యాంక్ లోన్ ఉంటుందన్నారు. ఇది కేవలం ఐదు మంది రైతులకే కాకుండా మిగిలిన రైతులకు ఉపయోగపడేలా చూడాలన్నారు. పదేళ్ల క్రితం అమెరికాలో టెక్నాలజీ సాయంతో వ్యవసాయాన్ని చూశానని.. ఇప్పుడు ఏపీలో కూడా ఇలాంటి విధానాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మరమ్మత్తులకు గురైన త్రాగునీటి ప్లాంట్ కు రిపేరి చేయించి తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే సునీత భూమి పూజ చేసారు. 1.60కోట్ల ఎస్ఎస్ఏ నిధులతో అదనపు భవనాల నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేషే విద్యాశాఖ మంత్రిగా వచ్చిన తర్వాత పాఠశాలల రూపురేఖలు పూర్తి గా మారుతున్నాయన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే మోడల్ స్కూల్స్, కస్తూరిబాలో, ఇతర పాఠశాలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ......పేద విద్యార్థి చదువు ఆగకుడదనే ఉద్దేశ్యంతోనే

# తల్లి ఖాతాలో రూ.15వేలు తల్లికి వందనం

**అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తాం.**

**జగన్ పాలనలో పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి ఆగింది.**

**వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి ఎన్నో పరిశ్రమలు**

**వెళ్ళిపోయాయి ... మళ్ళీ ఇప్పుడిప్పుడే పరిశ్రమలు**

**ఏపీ వైపు దృష్టి సాధించాయి.**

**ఏపీని స్వర్ణాంధ్ర వైపు సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు**

**కొత్త చెరువు మండలం బైరాపురం పంచాయతీలో ఇంటింటికి**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి**





కొత్త చెరువు : పేద విద్యార్థుల చదువు మధ్యలో ఆగకూడదనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థి తల్లి ఖాతాలో రూ .15 వేలు జమ చేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం బైరాపురం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వాటి అమలు తీరును తెలుసుకునేందుకే స్థానిక ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు రావడం జరిగిందని తెలిపారు. అర్హులై ఉండి ఇంకా సంక్షేమ పథకాలు రాని లబ్ధిదారులు ఉంటే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇవే కాకుండా స్థానికంగా ప్రజలకు త్రాగునీరు ,విద్యుత్ ,సిసి రోడ్లు,రైతులకు రెవిన్యూ సమస్యలు , ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో పరిశ్రమలు ఈ రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారి ప్రత్యేక చొరవతో ఇప్పుడిప్పుడే ఏపీలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఈ ఐదేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసి సుమారు 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే సత్య సాయి జిల్లాలో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతానికి మరి కొన్ని పరిశ్రమలు ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సాధించారని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ మంత్రి టీజీ భరత్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బైరాపురం పంచాయతీలోని సాయి నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేశారు. సాయి నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అన్య విధంగా చూడాలని ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు కోరారు అదేవిధంగా నివాస ప్రాంతాలపై 33 కెవి విద్యుత్ లైను ఉండడంవల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిలో ప్రమాదం ఉందని వెంటనే వీటిని నివాసం లేని చోట ఏర్పాటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యేని కోరారు. ప్రజలు అడిగిన ఈ సమస్యపై ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ తో సంబంధిత సమస్యను ఫోన్ ద్వారా వెల్లడించారు .ఆ కాలనీలో ఇళ్లపై వెళ్లిన 33 కెవి విద్యుత్ లైన్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. దశలవారీగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం బండ్లపల్లి కమ్మవారిపల్లి లో జరిగిన జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బైరాపురం సర్పంచ్ రవి, టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్ ,మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ, వలిపీ శ్రీనివాసులు , మాజీ ఎంపిటిసి సుధాకర్ ,సురేష్, బండ్లపల్లి మాజీ సర్పంచ్ కిష్టప్ప ,టిడిపి నాయకులు చలపతి కిష్టప్ప ,కొత్తచెరువు మాజీ సర్పంచ్ శివప్రసాద్ , లోకనాథ నాయుడు ,శంకరప్ప ఒబిరెడ్డి లక్ష్మీనారాయణ శంకరప్ప కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పక్కాగా ఉండాలి

**అత్యంత ప్రమాదకర యాక్సిడెంట్ జరిగే**

**అవకాశాలు ఉన్న పరిశ్రమల యాజమాన్యాలు**

**అత్యంత అప్రమత్తంగా భద్రతా ప్రమాణాలు**

**శాఖపరమైన స్టాండర్డ్స్ మేరకు**


**తప్పక అమలు చేయాలి**

**అత్యంత, మైనర్ ప్రమాదకర పరిశ్రమలను 15**

**రోజుల్లోపు ఖచ్చితంగా అధికారులు**

**తనిఖీ చేసి నివేదిక అందించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



అనంతపురం, : జిల్లాలోని అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాల అమలు పక్కాగా ఉండాలని, ఎక్కడా ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో కార్మికుల భద్రత అనేది చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లాలో 4 అత్యంత ప్రమాదకర రసాయనాలు కలిగిన పరిశ్రమలు, మరో 7 సాధారణ ప్రమాదకర రసాయనాలు కలిగిన పరిశ్రమలు కలిపి మొత్తం 11 పరిశ్రమలు ఉండగా, అన్ని పరిశ్రమలను 15 రోజుల్లోపు ఫ్యాక్టరీస్, పరిశ్రమల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జిల్లా ఫైర్ అధికారి, తదితర శాఖల అధికారులు తనిఖీ చేసి నివేదిక అందించాలన్నారు. ఇప్పటివరకు అన్ని పరిశ్రమలను ఎందుకు తనిఖీ చేయలేదని ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, ఇతర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. 15 రోజుల్లోపు ఖచ్చితంగా తనిఖీలు నిర్వహించి నివేదికలను ఎక్సెల్ ట్రాక్ షీట్ లో పూర్తి వివరాలను అందజేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని ఆదేశించారు. ప్రమాదం జరిగినప్పుడు ఎగ్జిట్ ప్లాన్ పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. అన్ని పరిశ్రమల్లోనూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, అన్ని చోట్లా లీకేజీ లింక్డ్ సైరన్ ఏర్పాటు కావాలన్నారు. 45 రోజులకు ఒకసారి డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఆయా పరిశ్రమలలో ప్రమాదకర రసాయనాలపై కార్మికులకు అవగాహన కల్పించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతపై ప్రతి ఒక్క కార్మికునికి తెలియజేయాలన్నారు. పరిశ్రమలలో రసాయనాలు లీక్ అయితే సంబంధిత రెవెన్యూ, పోలీస్ స్టేషన్ కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కి, ఫ్యాక్టరీల శాఖ తదితరులకు సత్వరమే సమాచారం అందేలా అనుసంధాన వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. లోకల్ ఇన్సిడెంట్ కంట్రోలర్ వివరాలు పరిశ్రమల వారీగా అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా రవాణా అధికారి వారు ప్రమాదకర రసాయనాలను తరలించే ట్యాంకర్ల వివరాలను డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారితో సమన్వయం చేసుకొని డేటాబేస్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. వారంలోపు జిల్లా క్రైసిస్ గ్రూప్ వారికి కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరిశ్రమలో, ఫ్యాక్టరీలో ఒక నిర్దిష్టమైన చెక్ లిస్ట్, ఎస్ఓపి మేరకు అన్ని చర్యలు చేపట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ముని ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మురళీకృష్ణ, ఐటిసిఎల్, హెచ్పిసిఎల్, గాయత్రి డైరీ, సప్తగిరి కాంఫర్ తదితర ఫ్యాక్టరీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ధరలు తగ్గుతాయా? డబ్ల్యూజీసీ కీలక అంచనా!



ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పడితే, రాబోయే మధ్యకాలంలో బంగారం ధరలు కాస్త దిగివచ్చే అవకాశం ఉందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) తాజా నివేదిక అంచనా వేస్తోంది. అమెరికా డాలర్ మరింత బలపడినా, ప్రభుత్వ బాండ్ల రాబడులు పెరిగినా కూడా పసిడి ధరలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. కేంద్ర బ్యాంకుల బంగారు కొనుగోళ్లు మందగించడం, వినియోగదారుల కొనుగోళ్లు తగ్గడం సైతం ధరలు దిగి రావడానికి దారి తీయవచ్చునని డబ్ల్యూజీసీ పేర్కొంది.బంగారం ధరలు తగ్గుతాయా? డబ్ల్యూజీసీ కీలక అంచనా!24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ49 తగ్గడంతో.. రూ.9,928 వద్ద కొనసాగుతుంది. 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ.45 తగ్గింది. ప్రస్తుతం గ్రాము ధర రూ.9,100గా ఉంది. ఇక 18 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ.37 తగ్గి.. రూ.7,446వద్ద కొనసాగుతుంది.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పడితే, రాబోయే మధ్యకాలంలో బంగారం ధరలు కాస్త దిగివచ్చే అవకాశం ఉందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) తాజా నివేదిక అంచనా వేస్తోంది. అమెరికా డాలర్ మరింత బలపడినా, ప్రభుత్వ బాండ్ల రాబడులు పెరిగినా కూడా పసిడి ధరలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. కేంద్ర బ్యాంకుల బంగారు కొనుగోళ్లు మందగించడం, వినియోగదారుల కొనుగోళ్లు తగ్గడం సైతం ధరలు దిగి రావడానికి దారి తీయవచ్చునని డబ్ల్యూజీసీ పేర్కొంది.2022 నవంబరులో ఔన్స్ మేలిమి బంగారం ధర 1,429 డాలర్లు ఉండగా, ప్రస్తుతం అది రెట్టింపు కన్నా ఎక్కువగా 3,300 డాలర్లకు చేరింది. అంటే ఏడాదికి సగటున 30% రాబడి లభించిందని డబ్ల్యూజీసీ గుర్తు చేసింది. ఈ భారీ పెరుగుదలకు ప్రధానంగా మూడు అంశాలు కారణం. ఒకటి, ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు తమ పసిడి నిల్వలను గణనీయంగా పెంచుకోవడం. రెండు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తీవ్రమవడం. మూడు, అమెరికా విధించిన టారిఫ్‌ల వల్ల అంతర్జాతీయ వాణిజ్యానికి ఆటంకాలు ఏర్పడతాయన్న భయాలు. ఈ పరిస్థితులలో సురక్షిత పెట్టుబడిగా బంగారంపైకి భారీగా నిధుల ప్రవాహం పెరిగింది.ఇప్పుడు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు నెమ్మదిగా సద్దుమణుగుతున్నాయని, వాణిజ్య ఒప్పందాలు కూడా ఒక కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని డబ్ల్యూజీసీ నివేదిక విశ్లేషించింది. ఈ పరిణామాల వల్ల బంగారంపై పెట్టుబడులు తగ్గే అవకాశం ఉంది. దీర్ఘకాలంలో పసిడి ధరలు గణనీయంగా తగ్గాలంటే మరిన్ని పెద్ద సంస్థాగత మార్పులు అవసరమని నివేదిక అభిప్రాయపడింది. అయితే, విపరీతంగా పెరిగిన ప్రస్తుత ధరల నేపథ్యంలో, గిరాకీ తగ్గడం వల్ల మధ్యకాలానికి ధరలు తగ్గుతాయని డబ్ల్యూజీసీ అంచనా వేస్తుంది.

# మీకు ఎస్‌బీఐ, కోటాక్ బ్యాంక్‌లో అకౌంట్ ఉందా? ఈ రోజుల్లో బ్యాంకింగ్ సేవలు బంద్!




యూపీఐ లైట్ అనేది చిన్న లావాదేవీలను (రూ. 500 కంటే తక్కువ) త్వరగా, సులభంగా ప్రాసెస్ చేయడానికి రూపొందించబడిన చెల్లింపు వ్యవస్థ. %ఖూ×% లైట్‌ను ఎలా యాక్టివేట్ చేయాలో తెలుసుకోండి. మీరు %+శీశీస్త్రశ్రీవ ూఖఎ%ని ఉపయోగిస్తారని అనుకుందాం, ముందుగా.. ప్రభావిత సేవలలో %ఖూ×% (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్), %ూచీూ, ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్ (%ూవీ%), రిటైల్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ (%=×చీదీ%), రియల్-టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ (%ూ+ూ%), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ (%చీజుఖీ%) వంటి డిజిటల్ సేవలు ఉన్నాయి. ఈ డిజిటల్ సేవలన్నీ జూలై 16, 2025న తెల్లవారుజామున 1:05 నుండి 2:10 గంటల మధ్య తాత్కాలికంగా అందుబాటులో ఉండవు.అయితే ఈ కాలంలో వినియోగదారులు యూపీఐ లైట్‌ను ఉపయోగించాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన అధికారిక %శ% ఖాతా నుండి ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. ఈ సేవలు మధ్యాహ్నం 2:10 గంటలకు తిరిగి ఉపయోగించడానికి అందుబాటులో ఉంటాయని పేర్కొంది. లైట్ అనేది చిన్న లావాదేవీలను (రూ. 500 కంటే తక్కువ) త్వరగా, సులభంగా ప్రాసెస్ చేయడానికి రూపొందించబడిన చెల్లింపు వ్యవస్థ. %ఖూ×% లైట్‌ను ఎలా యాక్టివేట్ చేయాలో తెలుసుకోండి. మీరు %+శీశీస్త్రశ్రీవ ూఖఎ%ని ఉపయోగిస్తారని అనుకుందాం, ముందుగా మీరు యాప్‌ను తెరవాలి. యాప్‌ను తెరిచిన తర్వాత మీరు యాక్టివేట్ %ఖూ×% లైట్ ఎంపికను చూస్తారు. ఈ ఎంపికపై క్లిక్ చేసి అవసరమైన సమాచారాన్ని పూరించడం ద్వారా మీరు %ఖూ×% లైట్‌ను యాక్టివేట్ చేయవచ్చు.కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవలు ఎప్పుడు మూసి ఉంటాయి?ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, మీకు కోటక్ బ్యాంక్‌లో బ్యాంక్ ఖాతా ఉంటే జూలై 17, 18 తేదీలలో మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా %చీజుఖీ% ద్వారా లావాదేవీలు ఉదయం 12 నుండి ఉదయం 2 గంటల వరకు పనిచేయవు. జూలై 20, 21 తేదీలలో నెట్ బ్యాంకింగ్, %ఖూ×%, మొబైల్ బ్యాంకింగ్ ఉదయం 12 నుండి ఉదయం 2 గంటల వరకు పనిచేయవు. అలాగే జూలై 20,21 తేదీలలో చెల్లింపు గేట్‌వే సేవ ఉదయం 12 నుండి ఉదయం 3 గంటల వరకు పనిచేయదు. మీకు ఏదైనా ముఖ్యమైన లావాదేవీ ఉంటే ముందుగానే చేయండి.

# మొదటిసారి 2500 కోట్లు సంపాదించిన పతంజలి.. ఇన్వెస్టర్లకు బోనస్




పతంజలి ఫుడ్స్ షేర్లలో పెరుగుదలతో వాటాదారులకు పెద్ద బహుమతి ఇవ్వనుంది. పతంజలి ఫుడ్స్ మొదటిసారిగా బోనస్ షేర్ల జారీని ప్రకటించవచ్చు. స్టాక్ మార్కెట్‌కు సమాచారం ఇస్తూ, జూలై 17న కంపెనీ బోర్డు బోనస్ షేర్ల జారీపై చర్చిస్తుందని కంపెనీ తెలిపింది..రాందేవ్ కంపెనీ పతంజలి ఫుడ్స్ తొలిసారిగా దాదాపు రూ.2500 కోట్లు ఆర్జించినట్లు ప్రకటించింది. పతంజలి ఫుడ్స్ తొలిసారిగా పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను ఇవ్వడానికి సన్నాహాలు చేస్తోంది. జూలై 17న దీనిని పరిశీలిస్తామని ప్రకటించింది. ఆ తర్వాత కంపెనీ షేర్లు దెబ్బతిన్నాయి. ఒకప్పుడు కంపెనీ షేరు రూ.1750 దాటింది. కానీ స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత కంపెనీ షేరు 4 శాతం పెరిగింది. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.2500 కోట్లు పెరిగింది.కంపెనీ షేర్లలో భారీ పెరుగుదల: డేటా ప్రకారం.. పతంజలి ఫుడ్స్ షేర్లు చాలా రోజులుగా అద్భుతమైన వృద్ధిని సాధించాయి. కంపెనీ స్టాక్ 4.05 శాతం లాభంతో రూ.1743.15 వద్ద ముగిసింది. అయితే ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ స్టాక్ కూడా రోజు గరిష్ట స్థాయి రూ.1751.70కి చేరుకుంది. అయితే, కంపెనీ స్టాక్ రూ.1675.35 వద్ద ప్రారంభమైంది. సెప్టెంబర్ 4, 2024న, కంపెనీ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,030.00కి చేరుకుంది. దీని కారణంగా కంపెనీ స్టాక్ రికార్డు గరిష్ట స్థాయి కంటే 14 శాతం కంటే ఎక్కువ దిగువన ఉన్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో పతంజలి ఫుడ్స్ షేర్లు మరింత వృద్ధి చెందే అవకాశం ఉంది.దాదాపు 2,500 కోట్ల లాభం:కంపెనీ షేర్ల పెరుగుదల కారణంగా పతంజలి ఫుడ్స్ మార్కెట్ క్యాప్ కూడా మంచి పెరుగుదలను చూసింది. అంటే రూ.2500 కోట్లు. డేటాను పరిశీలిస్తే, జూలై 14న అంటే ఒక రోజు ముందు, కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.60,732.49 కోట్లుగా ఉంది. మంగళవారం స్టాక్ ముగిసే సమయానికి రూ.63,190.29 కోట్లకు చేరుకుంది. దీని అర్థ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,457.8 కోట్లు పెరిగింది. వీలైనంత త్వరగా మార్కెట్ క్యాప్‌ను రూ.70 వేల కోట్లకు మించి తీసుకెళ్లడమే కంపెనీ లక్ష్యం.ఆ కంపెనీ షేర్లు ఎందుకు పెరిగాయి?పతంజలి ఫుడ్స్ షేర్లలో పెరుగుదలతో వాటాదారులకు పెద్ద బహుమతి ఇవ్వనుంది. పతంజలి ఫుడ్స్ మొదటిసారిగా బోనస్ షేర్ల జారీని ప్రకటించవచ్చు. స్టాక్ మార్కెట్‌కు సమాచారం ఇస్తూ, జూలై 17న కంపెనీ బోర్డు బోనస్ షేర్ల జారీపై చర్చిస్తుందని కంపెనీ తెలిపింది. బాబా రామ్‌దేవ్ మాతృ సంస్థ రుచి సోయాను 2019 సంవత్సరంలో కొనుగోలు చేసింది. దీనిని 2022లో పతంజలి ఫుడ్స్‌గా పేరు మార్చారు. ఆ తర్వాత కంపెనీ రూ.4300 కోట్ల విలువైన తీసుకువచ్చారు.

# ఇక సైబర్ మోసాలకు చెక్ డిజిటల్ చెల్లింపుల సేఫ్టీకి ఎన్‌పీసీఐ సూచనలు!





డిజిటల్ చెల్లింపులు మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారాయి. కోట్లాది మంది తమ రోజువారీ లావాదేవీలను వేగంగా, సులభంగా పూర్తి చేయడానికి వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే, డిజిటల్ చెల్లింపుల వాడకం పెరుగుతున్న కొద్దీ, వాటి భద్రత పట్ల అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. సురక్షితమైన చెల్లింపు పద్ధతులను పాటించడం ద్వారా మీ డిజిటల్ అనుభవం సురక్షితంగా ఉంటుందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%చీూజ×%) సూచిస్తోంది. ఈ నేపథ్యంలో, డిజిటల్ చెల్లింపులను సురక్షితంగా చేయడానికి %చీూజ×% అందించిన 5 ముఖ్యమైన చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాండిజిటల్ చెల్లింపులు దేశ వ్యాప్తంగా కోట్లాది మందికి రోజువారీ లావాదేవీలను వేగవంతం, సులభతరం చేశాయి. వాడకం పెరిగే కొద్దీ, డిజిటల్ చెల్లింపుల భద్రత పట్ల వినియోగదారులలో అవగాహన పెరగాలి. సురక్షితమైన చెల్లింపు విధానాలను పాటించడం సులభమే, ఇవి దీర్ఘకాలంలో మీకు డిజిటల్ అనుభూతిని భద్రంగా ఉంచుతాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( డిజిటల్ చెల్లింపులను సురక్షితంగా జరపడానికి 5 చిట్కాలను సూచిస్తోంది.1. చెల్లించే ముందు ఓసారి సరిచూడండి:ఏదైనా పేమెంట్ చేసేటప్పుడు స్క్రీన్‌పైన కనిపించే పేరును తప్పకుండా తనిఖీ చేయండి. మీరు ఎవరికి డబ్బు పంపిస్తున్నారో, ఆ పేరే స్క్రీన్ మీద ఉందో లేదో నిర్ధారించుకోండి. చెల్లింపును నిర్ధారించడానికి కొన్ని సెకన్ల సమయం తీసుకోండి. తొందరపడి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడండి.2. నమ్మకమైన యాప్‌లు, వెబ్‌సైట్లనే వాడండి:ఎప్పుడూ అధికారికమైన, పేరున్న యాప్‌లు లేదా వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే చెల్లింపులు జరపండి. మీకు తెలియని వారు, నమ్మకం లేని వారు పంపే లింకుల ద్వారా యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. అటువంటి లింకులను క్లిక్ చేయకండి.3. పిన్ లేదా ఓటీపీని ఎవరికీ చెప్పకండి:మీ యూపీఐ పిన్, ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్), లేదా బ్యాంక్ వివరాలు అత్యంత వ్యక్తిగతమైనవి, గోప్యమైనవి. మేము బ్యాంక్ నుండి కాల్ చేస్తున్నాం, లేదా పోలీసులం, లేదంటే ప్రభుత్వ కార్యాలయానికి చెందినవారం అని ఎవరైనా చెప్పినా సరే, ఈ వివరాలను ఎవరితోనూ పంచుకోకండి.4. హడావిడిగా పేమెంట్ చేయవద్దు:వెంటనే పేమెంట్ చేయాలని లేదా మీ వివరాలను అత్యవసరంగా ఇవ్వాలని ఎవరైనా మిమ్మల్ని తొందరపెడితే, కంగారుపడకండి. కాస్త సమయం తీసుకోండి. ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి. అవసరమైతే, వారికి తిరిగి కాల్ చేస్తానని చెప్పండి. మీకు కావాల్సినంత సమయం తీసుకోవడంలో ఎటువంటి తప్పు లేదు.5. పేమెంట్ అలర్ట్‌లను ఆన్ చేసుకోండి:మీరు చేసే చెల్లింపులకు సంబంధించిన ఎస్ఎంఎస్, యాప్ నోటిఫికేషన్‌లను ఎప్పుడూ ఆన్ చేసి ఉంచండి. ప్రతి అలర్ట్‌ను జాగ్రత్తగా చదవండి. ఏదైనా తేడాగా అనిపిస్తే, వెంటనే మీ బ్యాంక్ లేదా పేమెంట్ యాప్‌ను సంప్రదించండి.ఈ అలవాట్లను పెంపొందించుకోవడం ద్వారా మీరు మీ డిజిటల్ భద్రతను సొంతంగా చూసుకోగలరు. అవగాహన, బాధ్యతాయుతమైన వినియోగం పెరిగే కొద్దీ రోజువారీ డిజిటల్ చెల్లింపులు సురక్షితంగా మారుతాయి. అనుమానాస్పద నంబర్లు కనిపించినప్పుడు వెంటనే నేషనల్ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి డయల్ చేయండి లేదా టెలికమ్యూనికేషన్స్ విభాగానికి ఫిర్యాదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేయాల్సి వస్తే, దర్యాప్తుకు సహాయపడటానికి మెసేజ్‌లను సేవ్ చేసుకోండి, స్క్రీన్‌షాట్‌లు తీసుకోండి, సంభాషణలను నమోదు చేయండి.ఎన్ఎస్ఈలో విద్యుత్ ఫ్యూచర్స్ ప్రారంభం..ఇండియా %-% నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) భారత విద్యుత్ డెరివేటివ్స్ మార్కెట్ అభివృద్ధిలో కీలక ముందడుగు వేసింది. విజయవంతంగా నెలవారీ విద్యుత్ ఫ్యూచర్స్ కాంట్రాక్టులనుప్రారంభించినట్లు ఎన్ఎస్ఈసోమవారం ప్రకటించింది.

## తల్లిదండ్రులకు బిగ్ అప్డేట్.. వెంటనే ఇలా చేయకపోతే మీ పిల్లల ఆధార్ రద్దవుతుంది..




చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్‌కు సంబంధించి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక అలర్ట్ జారీ చేసింది. చిన్నారికి ఏడేళ్లు వచ్చినా బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోయి ఉంటే.. ఆ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తల్లిదండ్రులకు, సంరక్షకులకు సూచించింది. ఈ మేరకు %ఖ×ణూ×% కీలక ప్రకటన విడుదల చేసింది.చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్‌కు సంబంధించి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (%ఖ×ణూ×%) కీలక అలర్ట్ జారీ చేసింది. చిన్నారికి ఏడేళ్లు వచ్చినా బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోయి ఉంటే.. ఆ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తల్లిదండ్రులకు, సంరక్షకులకు సూచించింది. ఈ మేరకు %ఖ×ణూ×% కీలక ప్రకటన విడుదల చేసింది. 5 నుండి 7 సంవత్సరాల వయస్సు గల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్‌లను వీలైనంత త్వరగా అప్‌డేట్ చేయాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (%ఖ×ణూ×%) రిమైండర్ లో పేర్కొంది. ఆధార్ నమోదు కేంద్రాలలో 7 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ నవీకరణలు ఉచితం అని పేర్కొంది. అయితే, 7 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు అప్డేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే.. ఆధార్ నంబర్‌ను రద్దు చేయవచ్చు లేదా.. ఆలస్యమైన అప్డేషన్లకు రూ.100 రుసుము వర్తిస్తుంది.ఈ అప్డేషన్ ఎందుకు ముఖ్యమైనది?"నవీకరించబడిన బయోమెట్రిక్‌తో కూడిన ఆధార్ జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుంది.. పాఠశాల అడ్మిషన్లు, ప్రవేశ పరీక్షలకు నమోదు చేసుకోవడం, స్కాలర్‌షిప్‌ల ప్రయోజనాలను పొందడం, %ఐదీ% (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పథకాలు లాంటి మొదలైన సేవలను పొందేందుకు ఆధార్ అప్డేట్ గా ఉండటం ముఖ్యం.. ఏడేళ్లు దాటిన బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోతే.. ఆధారం నంబర్ డీయాక్టివేట్ అవుతుంది.." అని %ఖ×ణూ×% నొక్కి చెప్పింది. తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించింది.ఇది ముందుగా ఎందుకు చేయలేము?.."ఐదేళ్ల లోపు పిల్లల ఆధార్ నమోదు కోసం వేలిముద్రలు.. ఐరిస్ బయోమెట్రిక్స్ సేకరించబడవు.. ఎందుకంటే అవి ఆ వయస్సులో పరిపక్వత చెందవు" అని స్పష్టం చేసింది.ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, %ఖ×ణూ×% పిల్లల ఆధార్‌తో అనుసంధానించబడిన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌లకు %ూమీ% హెచ్చరికలను పంపడం ప్రారంభించింది.. తల్లిదండ్రులను తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ (%వీదీఖ%) పూర్తి చేయాలని కోరింది.పిల్లల ఆధార్ బయోమెట్రిక్‌ల అప్డేషన్ కోసం ఇలా చేయండి..సమీపంలోని ఆధార్ సేవా కేంద్రాన్ని లేదా అధీకృత కేంద్రాన్ని సందర్శించండి.అవసరమైన పత్రాలను సిద్ధం చేయండిపిల్లల ఆధార్ కార్డును తీసుకెళ్లండి.జనన ధృవీకరణ పత్రం లేదా పాఠశాల %×ణ% వంటి సహాయక పత్రాలు అవసరం కావచ్చు.నవీకరణ ఫారమ్ నింపండి..అవసరమైన వివరాలను అందించి, కొత్త వేలిముద్రలు, ఐరిస్ స్కాన్.. ఛాయాచిత్రాన్ని సమర్పించండి.ప్రక్రియ పూర్తైన అనంతరం రసీదు పొందండిసమర్పించిన తర్వాత, మీరు అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్ (%ఖ=చీ%)తో కూడిన రసీదు స్లిప్‌ను అందుకుంటారు.ట్రాక్ అప్‌డేట్ స్థితి.. దీని ద్వారా ఆధార్ అప్డేషన్ ను తనిఖీ చేయొచ్చు.. వెబ్‌సైట్‌లోని %ఖ=చీ%ని ఉపయోగించి ఆన్‌లైన్‌లో నవీకరణ స్థితిని తనిఖీ చేయవచ్చు..15 ఏళ్ల వయసులో రెండవ అప్‌డేట్ కూడా అవసరమే..పిల్లలకి 15 ఏళ్లు నిండినప్పుడు మరొక బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరి అని %ఖ×ణూ×% తల్లిదండ్రులకు గుర్తు చేసింది.. ఎందుకంటే కౌమారదశలో శారీరక లక్షణాలు మారుతాయి.చివరి నిమిషంలో వచ్చే ఇబ్బందులను నివారించ డానికి.. ఆధార్-లింక్డ్ సేవలకు అంతరాయం లేకుండా యాక్సెస్ ఉండేలా చూసు కోవడానికి తల్లిదండ్రులు వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేయాలని ప్రకటనలో తెలిపింది.

## అంబానీ సంచలన నిర్ణయం.. మీ టీవీని కంప్యూటర్‌గా మార్చుకోవచ్చు..




దాదాపు 70 శాతం భారతీయ కుటుంబాలకు టీవీ ఉంది. కానీ 15 శాతం మందికి మాత్రమే కంప్యూటర్ ఉంది. జియోపీసీ కంప్యూటింగ్‌ను చౌకగా, సులభంగా చేయగలదు. ముఖ్యంగా గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాలకు ఉపయోగకరంగా ఉండనుంది. అలాగే రిలయన్స్..భారతదేశంలోని ప్రతి ఇంటికి కంప్యూటర్లను తీసుకువస్తామని హామీ ఇచ్చే %జీఅశ్రీూజ% సేవను ప్రారంభించడం ద్వారా రిలయన్స్ జియో మరో పెద్ద అడుగు వేసింది. ఈ సేవ %జీఅశీ% సెట్ టాప్ బాక్స్ ద్వారా పనిచేస్తుంది. అలాగే వెబ్ బ్రౌజింగ్, ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావడం, ఆఫీస్ యాప్‌లను ఉపయోగించడం వంటి రోజువారీ కంప్యూటింగ్ పనుల కోసం రూపొందించారు.ఇది కూడా చదవండి: %దీూచీ%: కస్టమర్లకు గుడ్‌న్యూస్.. ఇప్పుడు సూపర్ ఫాస్ట్ ఇంటర్నెట్.. సిమ్‌ని ఇలా చేయండి!జియోపీసీ అంటే ఏమిటి? అనేది మీ టీవీని కంప్యూటర్‌గా మార్చే వర్చువల్ డెస్క్‌టాప్ సేవ. దీని కోసం మీకు %జీఅశీ% సెట్ టాప్ బాక్స్, అనుకూలమైన టీవీ, కీబోర్డ్-మౌస్ మాత్రమే అవసరం. %జీఅశ్రీూజ వీఅఎతీశీంశీట్ ూటటఅషవ%కి ఓపెన్ సోర్స్ ప్రత్యామ్నాయమైన %ూఅఎతీమాటటఅషవ%తో వస్తుంది. %వీఅఎతీశీంశీట్% యాప్‌లు స్థానికంగా మద్దతు ఇవ్వనప్పటికీ, మీరు వాటిని బ్రౌజర్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు. కెమెరా, ప్రింటర్ వంటి పరికరాలకు ప్రారంభ దశలో మద్దతు లేదు. కానీ సిస్టమ్ ప్రాథమిక ఉపయోగం కోసం సిద్ధంగా ఉంది.యాప్స్ విభాగానికి వెళ్లి %జీఅశ్రీూజ% యాప్‌ను ఓపెన్ చేయం. లేదా బ్లూటూత్ కీబోర్డ్-మౌస్‌ను సెట్ టాప్ బాక్స్‌కు కనెక్ట్ చేయండి. ఖాతాను సెటప్ చేసి మీ వివరాలను పూరించండి. "ఇప్పుడే ప్రారంభించు" పై క్లిక్ చేయడం ద్వారా ని ఉపయోగించడం ప్రారంభించండి. ఎంత ఖర్చవుతుంది?ఉపయోగించడానికి కస్టమర్లు %జీఅశీ% సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు లేదా రూ. 5,499 వన్-టైమ్ ఫీజు చెల్లించడం ద్వారా దాన్ని యాక్సెస్ చేయవచ్చు. ప్రస్తుతం ఈ సేవ ఉచిత ట్రయల్ అందించనుంది. ఈ సేవతో రిలయన్స్ జియో మరోసారి తన వ్యవస్థను బలోపేతం చేస్తోంది. %జీఅశీ% ఈ చర్య డిజిటల్ ఇండియా, రిమోట్ వర్కింగ్/లెర్నింగ్‌ను కూడా వేగవంతం చేస్తుంది.ఎవరు ప్రయోజనం పొందుతారు?టెక్ క్రంచ్ నివేదిక ప్రకారం.. జియో తన 488 మిలియన్ల వినియోగదారులను మరింత పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. కంప్యూటర్ యాక్సెస్ చాలా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ సేవ గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్‌కు చెందిన తరుణ్ పాఠక్ అన్నారు. దాదాపు 70 శాతం భారతీయ కుటుంబాలకు టీవీ ఉంది. కానీ 15 శాతం మందికి మాత్రమే కంప్యూటర్ ఉంది. జియోపీసీ కంప్యూటింగ్‌ను చౌకగా, సులభంగా చేయగలదు. ముఖ్యంగా గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాలకు ఉపయోగకరంగా ఉండనుంది.

# వారికి మళ్లీ ఎందుకీ ఆశలు?



వారికి తెలంగాణపై కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఆశలు కలుగలేదు. ఆశల మాట అట్లుంచండి, ఇటు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేదు. ఆ విధమైన సాహసాలు, ఆశలు ఇక్కడ రేవంత్‌రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలయ్యాయి. ఆయన పాలనను ఏడాది పాటు చూసిన వెనుక రెండవ సంవత్సరం నడుస్తుండగా.

ఇక్కడ రెండవ సంవత్సరం వచ్చేసరికి అటు ఏపీలో చంద్రబాబు తిరిగి అధికారానికి వచ్చి కుదురుకోవటం మొదలైంది. ఆ విధంగా అక్కడి శక్తులకు, ఇక్కడి శక్తులకు కలిసి, రేవంత్ రెడ్డి కాలం తమకు తగిన అదనుగా తోస్తున్నది. దానితో ఇరువురు కలిసి,

తెలంగాణను పరోక్షంగా తమ అదుపులోకి తీసుకునేందుకు వ్యూహరచన చేసి అమలు జరుపుతున్నారు. తెలంగాణలోని చంద్రబాబు అనుకూల మీడియా ఇందులో తన పాత్ర తాను పోషిస్తున్నది. ఇక్కడ ఒక విషయం గుర్తించాలి. ఈ తరహా ఆశలు, వ్యూహాలు చంద్రబాబు వర్గాన్ని కేంద్రంగా చేసుకొని వారి చుట్టూ తిరుగుతున్నవే.

అక్కడి సామాన్య ప్రజలలో ఇటువంటి ఆలోచనలు కనిపించటం లేదు. అట్లాగే, కోస్తాంధ్ర ప్రాంతాన్ని మినహాయిస్తే రాయలసీమ, ఉత్తరాంధ్రలతో పాటు, గోదావరి సీమలోనూ దీనితో మమేకత ఏమీ లేదు. అనగా,

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును ఏ వర్గాలైతే శతవిధాలా వ్యతిరేకించి విఫలమయ్యాయో, తిరిగి వారికే ఈ ఆశలన్న మాట. ఒకసారి ఉద్యమకాలానికి వెళ్లి చూద్దాం. అప్పుడు ఇదే వర్గం తెలంగాణ ఏర్పాటును మనసా వాచా కర్మణా వ్యతిరేకించింది. అందుకు కారణం వారి ప్రయోజనాలని తెలిసిందే గనుక తిరిగి చెప్పుకోనక్కరలేదు. అయితే, వారి తరహా ప్రయోజనాలేవీ లేని ఉత్తరాంధ్ర, గోదావరి, రాయలసీమ వాసులు చివరికి కోస్తాంధ్రకు చెందిన బడుగు బలహీన వర్గాలవారు కూడా ఆ వ్యతిరేకతలో భాగం కాలేదు.

అక్కడ సృష్టి అయిన సమైక్యాంధ్ర ఉద్యమం కేవలం దోపిడీదారులైన ధనిక వర్గాల వారిదని వారికి అవగాహన కలిగింది. కనుకనే ఆ ఉద్యమంలో వారు భాగస్వాములు కాలేదు. అయినా, పాలకులకు, ధనికులకు రకరకాల బలాలు ఉంటాయి గనుక వాటిని ఉపయోగించి కృత్రిమ ఉద్యమపు గాలి బుడగ ఒకటి సృష్టించి, కొద్దికాలం కృత్రిమంగా నడిపారు. ఆ బుడగలోని గాలి త్వరలోనే దిగిపోతూ చివరికి పేలిపోయింది. ఇదంతా నా పర్యటనలలో కండ్లారా చూసిన విషయం. అంతేకాదు. తెలంగాణ ఏర్పడితే తమ పరిస్థితి ఏమిటని ఆంధ్ర ప్రాంతంలోని వారికి, అంతకన్న ఎక్కువగా అప్పటికే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ జిల్లాలలో నివసిస్తున్న వారికి కొద్ది సంశయాలు ఏమైనా ఉంటే, అవి కేసీఆర్ పాలన మొదలైన స్వల్పకాలంలోనే సమసిపోయాయి.

ఆ సమాచారాలు ఆంధ్ర జిల్లాలకు రోజువారీగా చేరుతుండేవి. దీనంతటిలోని ఒక విశేషం, ఇక్కడి ఆంధ్రులకు, అక్కడి ఆంధ్రులకు కూడా కేసీఆర్ పాలన పట్ల ఆశ్చర్యంతో కూడిన సదభిప్రాయం కలగటం. తమకు కూడా అటువంటి పాలకుడుంటే బాగుండును కదా అనే మాట సర్వ సాధారణంగా మారింది. అప్పటికి కేసీఆర్ మొదటిసారి ప్రభుత్వాన్ని నడుపుతుండగా, ఆంధ్రలో నడుపుతున్న నాయకుడు ఉద్దండునిగా ప్రచారం పొందిన అనుభవజ్ఞుడు.

ఈ విధమైన తేడాల వల్లనే ఆంధ్ర ప్రజలు రెండవ ఎన్నికలో చంద్రబాబును చిత్తుగా ఓడించి తెలంగాణలో కేసీఆర్ పార్టీకి మూకుమ్మడిగా ఓటు వేశారు. మొన్న మూడవసారి సైతం, చంద్రబాబు పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా హైదరాబాద్ ఆంధ్రులంతా కేసీఆర్‌ను బలపరిచారు. ఈ విధమైన ఉద్యమకాలం నేపథ్యాన్ని, వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యాన్ని సమీక్షిస్తే అర్థమయ్యేదేమిటి? మొదట 1956లో తెలంగాణను ఆక్రమించిన వారు, తర్వాత నుంచి ఒప్పందాలను ఉల్లంఘించినవారు, ఉద్యమాలను అణచివేసినవారు,

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేవరకు ఈ ప్రాంతాన్ని అంతర్గత వలసగా మార్చుకొని దోపిడీ చేసినవారు, రాష్ట్రం రాకుండా శతవిధాల ప్రయత్నించినవారు, ఏర్పడిన తర్వాత సైతం విభజన సమస్యలను మిగిల్చి ఇబ్బందులు పెడుతున్నవారు, తమ పూర్వకాలపు అనుచరుడు రేవంత్‌రెడ్డి అసమర్థతను, విధేయతను ఉపయోగించుకుంటూ తెలంగాణను తమ పరోక్ష జాగీరుగా మార్చుకొనజూస్తున్న వారు అందరిదీ ఒకే జాతి, అదే వారసత్వం. మెర్కంటైల్ ఇంపీరియలిజం, భౌగోళిక వలసవాదం, సామ్రాజ్యవాదం, నయా వలసవాదం, ఆర్థిక-సాంకేతిక శాస్త్ర వలసవాదం, తర్వాత ట్రంప్ కాలపు టారిఫ్ వలసవాదం వలె, ఈ వర్గపు దోపిడీదారులు బహు రూపాలలో అవతరిస్తూ జాగీర్లు నడుపజూస్తుంటారు.

కానీ, ఈ వర్గాల వెంట సామాన్య ప్రజలుండరు. ప్రస్తుతం చంద్రబాబు సాగిస్తున్న నయా జాగీర్ చాణక్యంలోనూ తన వెంట ఇక్కడి సామాన్య ఆంధ్రులు గాని, అభివృద్ధినీ, ప్రశాంత జీవనాన్ని, తెలంగాణ ప్రజలతో ప్రేమపూర్వక సంబంధాల కొనసాగుదలను కోరుకునేవారు గానీ లేరు. ఆ విధంగా చంద్రబాబు ఒక ఒంటరి. ఇతరత్రా తన వర్గానికే చెందినప్పటికీ తన వలె ఆలోచించని వారు అనేకులు గనుక ఆ విధంగానూ ఒంటరి.

తనతో చేయి కలిపితే వచ్చేదీ పోయేదీ లేదు గనుక 'చేయి కలిపే చూద్దాము రామా హరీ' అనుకునే సినిమా నట నాయకుని భాగస్వామ్య ప్రయోజనం శూన్యం గనుక అట్లానూ ఒంటరి. తెలంగాణలో చంద్రబాబుతో పొత్తు నిప్పును ముట్టుకోవటమేనని బీజేపీకి తెలుసు గనుక ఆ విధంగానూ ఒంటరి. చివరికి తన వెంట నిజంగా నిలిచేది తన సామంత మీడియా మాత్రమే.

సామ్రాజ్యవాద చరిత్రలోనే కాదు, అంతర్గత వలసల చరిత్రలోనూ ఆసక్తికరమైన పరిస్థితి ఒకటి కనిపిస్తుంది. దోపిడీదారులు తమ ఓటమిని ఓడిన తర్వాత కూడా అంగీకరించరు. ఆ కొత్త స్థితిని స్వీకరించి అందుకు అనుగుణంగా వ్యవహరించరు. తమ దోపిడీ ప్రయత్నాలు సాగిస్తూనే ఉంటారు. అందుకు కొత్త కొత్త మార్గాలు అన్వేషిస్తుంటారు. తమ వల్ల కలిగిన, కలుగుతున్న, కలగగల హానిని సదరు ప్రజలు గ్రహించినట్టు, దానిని ఎంతమాత్రం ఆమోదించటం లేదన్నట్టు తెలిసి కూడా తమ ప్రయత్నాలు ఆపరు. చంద్రబాబు విషయమే చూద్దాం.

ఆయన ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించినపుడు, తర్వాత విభజన సమయంలో ఏమేమి చేశారన్న చరిత్ర అందరికీ తెలిసిందే గనుక ఇక్కడ గుర్తుచేయనక్కరలేదు. కాని విభజన చట్టంలో ఉన్న ప్రకారం తెలంగాణకు రావలసిన వాటికి, తర్వాత తను ఐదేండ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సమస్యలు సృష్టించారు. వాటిలో అనేకం ఈ పదకొండేండ్లు గడిచిన తర్వాత కూడా మిగిలే ఉండటాన్ని బట్టి ఆయన స్వభావం ఏమిటో గ్రహించవచ్చు.

అదంతా చాలదన్నట్టు, ఏపీలో మళ్లీ అధికారానికి వచ్చినాక గత ఏడాదిగా కూడా తెలంగాణకు నష్టం కలిగించి తాము లాభపడేందుకు కొత్త విధాలుగా ప్రయత్నిస్తున్నారు. అందుకు సరికొత్త ఉదాహరణ బనకచర్ల.

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కొనసాగుతుండి ఉంటే బనకచర్ల ప్రతిపాదన చేసేందుకైనా చంద్రబాబు సాహసించేవారా? ఆ ప్రతిపాదన వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఎంతటిదో ఆయనకు తెలియనిది కాదు. అయినప్పటికీ ఏ నష్టమూ లేదని నమ్మబలుకుతూ ఆ ప్రతిపాదనను ముందుకు తోసే ప్రయత్నం చేస్తున్నారంటే అందుకు మూడు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, పైన అనుకున్నట్టు తెలంగాణలో కేసీఆర్ అధికారంలో లేకపోవటం. రెండు, తన మద్దతుపై ఆధారపడిన కేంద్ర ప్రభుత్వం. మూడు, తనకు సహచరుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ ముఖ్యమంత్రి కావటం. ఇవిగాక మరొక పరిస్థితి కూడా ఆయనకు కలసివస్తున్నట్టు తోస్తున్నది.

అది, కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి ఇటువంటి విషయాలపై శ్రద్ధ లేకపోవటం. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఇటువంటి నష్టాలు జరిగితే ప్రజలలో అప్రతిష్ట పాలై తమ పార్టీకి కూడా నష్టం జరుగుతుంది. అటువంటప్పుడు తమ ముఖ్యమంత్రిని కట్టడిచేయాలి. కానీ, ఆ పనిచేయటం లేదు. తమకు కావలసిందల్లా ఇక్కడ అధికారంలో ఉండటం, తద్వారా పలురకాల లాభాలు పొందటం. రేవంత్ రెడ్డి మంత్రులకు, పార్టీ ముఖ్యులకు కూడా ఇదే పరమ లక్ష్యంగా మారినట్టు కనిపిస్తున్నది. ఇక్కడి పరిస్థితులను ఏఐసీసీ నాయకత్వానికి వివరించి జాగ్రత్తలు చెప్పవలసిన పార్టీ పరిశీలకురాలు ఒక అసమర్థ సజ్జనురాలి వలె రుజువు చేసుకుంటున్నారు.

ఇక్కడి మేధావులు అనబడే వారిలో పలువురు తమ తమ స్వీయ కారణాలతో మౌనదీక్షలు చేస్తున్నారు. చంద్రబాబును ఒక నెగెటివిస్ట్ సూక్ష్మబుద్ధిగా మనం అంగీకరించవలసి ఉంటుంది. పైన వివరించుకున్న పరిస్థితులను సాకల్యంగా సమీక్షించుకున్న ఆయన, తెలంగాణను తన వర్గపు నయాజాగీర్‌గా మార్చుకునేందుకు ఇదే సానుకూల సమయమన్న అంచనాకు వచ్చినట్టు స్పష్టమవుతున్నది. ఎప్పుడైనా ఇటువైపు ఉండే బలహీనతలు అటువైపు బలమవుతాయి.

కానీ, సరిగ్గా ఇక్కడనే చంద్రబాబు, ఆయన వర్గం, వారి మీడియా పెద్ద పొరపాటు చేసింది. కేసీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో లేకపోయినా ఏ మాత్రం చెక్కుచెదరని సజీవశక్తినీ, క్రియాశీలతనూ, అంతే ముఖ్యంగా తెలంగాణ ప్రజల చైతన్యాన్ని, పోరాట శక్తిని తప్పుగా అంచనా వేశారు.

ఉద్యమకాలంలో వేసిన తప్పుడు అంచనా వంటిదే ఇది కూడా. ఆ నాటి తప్పుడు అంచనా నుంచి చంద్రబాబు, ఆయన మీడియా ఎటువంటి పాఠాలు నేర్చుకోకపోవటం గమనించదగినది. బనకచర్ల అంశం ఉదాహరణకు పేర్కొంటున్నప్పటికీ అటువంటి అజెండాలు, రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నవి, సహకరిస్తున్నవి ఇంకా ఉన్నాయి. ఆయన ఇంకా పాలించే మూడున్నరేండ్లలో మరిన్ని ముందుకు వస్తాయి. అందువల్ల తెలంగాణ ప్రజలు, యువకులు, ఇంకా మిగిలిన మేధావి వర్గాలు నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరం. అలా ఉన్నప్పుడు వారిని ఏ శక్తీ ఎదుర్కొనజాలదు.

# గొంతు నొప్పి, దగ్గు, గొంతులో గరగర సమస్యలకు..
# సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!



గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### తేనె..

గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

### హెర్బల్ టీలు..

గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి. ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగా పనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడా గొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

### పుదీనా ఆకులు..

పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగవచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను ఉపయోగించి గొంతు నొప్పి, ఇతర గొంతు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

# డయేరియాకు నెలవు.. వర్ష రుతువు



రుతువుల్లో మార్పులతో కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వస్తుంటాయి. వానకాలంలో కలుషితమైన నీళ్లు, ఆహారం కారణంగా డయేరియా, కలరా లాంటి వ్యాధులు వ్యాపిస్తుంటాయి. పరిశుభ్రత పాటిస్తుండటం, జీవన ప్రమాణాలు పెరగడంతో కలరా అంతగా ప్రబలడం లేదు. దీనికి భిన్నంగా డయేరియా మాత్రం ఏడాదంతా ప్రబలే అవకాశం ఉన్నా, వర్ష రుతువులో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వానకాలంలో పరిసరాల్లో నీళ్లు నిల్వడం వల్ల ఇన్ఫెక్షన్లు కలిగించే సూక్ష్మక్రిముల పెరుగుదలకు తగిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ సీజన్‌లో కలుషితమైన నీళ్లు, అపరిశుభ్రమైన ఆహారం కారణంగానే డయేరియా అధికంగా వస్తుంది. దీని బారినపడితే రోజుకు మూడు నాలుగుసార్లకంటే ఎక్కువగా మల విసర్జనకు వెళ్లడం, నీళ్ల విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. కొన్నిసార్లు డయేరియా రెండు వారాల వరకు పీడిస్తుంది. దీన్ని అక్యూట్ డయేరియా అంటారు. 15 రోజుల కంటే ఎక్కువగా ఉంటే దాన్ని క్రానిక్ (దీర్ఘకాలిక) డయేరియా అని పిలుస్తారు. దీన్ని శరీరంలో మరిన్ని లోలోపలి సమస్యలకు సంకేతంగా భావించాలి. డయేరియా ఇన్ఫెక్షస్, ఇన్‌ఫ్లమేటరీ అని రెండు రకాలు. వైరస్, ప్రొటోజోవా లాంటి సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షస్ డయేరియా బ్యాక్టీరియా కలుగుతుంది. పొట్టలో ఇన్‌ఫ్లమేషన్ వల్ల, కొన్నిసార్లు ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ లాంటి దీర్ఘకాలిక పేగు సంబంధ వ్యాధుల వల్ల ఇన్‌ఫ్లమేటరీ డయేరియా కలుగుతుంది.

### ఎవరికి ముప్పు?

డయేరియా అన్ని వయసుల వారికి వస్తుంది. అయితే, పదేళ్లలోపు పిల్లలు, యాభై ఏళ్లు దాటిన పెద్దల్లో తీవ్రత, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలికంగా మధుమేహంతో బాధపడుతున్న వాళ్లు, హెచ్‌ఐవీ, గుండెజబ్బులు, స్టెరాయిడ్స్ లాంటి ఇమ్యునో సప్రెసివ్ మందులు వాడుతున్న వాళ్లు తీవ్రమైన డయేరియా బారినపడే ప్రమాదం ఉంది. ఇలాంటి వాళ్లలో ఓ మోస్తరు డయేరియా వచ్చినా డీహైడ్రేషన్, జబ్బు పడటం లాంటివి తొందరగా జరిగిపోతుంటాయి. వీరికి సత్వర వైద్య సహాయం అవసరం.

### నివారణ ఇలా..

ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తినే తిండి, తాగే నీళ్ల పట్ల జాగ్రత్తగా ఉండటం వానకాలంలో డయేరియా నివారణకు మేలైన మార్గాలు. ఇంకొన్ని చిట్కాలు కూడా అనుసరించాలి.

బయటి తిండికి, ముఖ్యంగా ఎక్కువ సమయం పాటు నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉండాలి.

కాచిన నీళ్లు, ఫిల్టర్ చేసిన నీళ్లు మాత్రమే తాగాలి.

చల్లటి, నిల్వ ఆహారాల కంటే వేడిగా, తాజాగా ఉన్నవి ఎంచుకోవాలి.

పానీపూరీ లాంటి వీధితిండ్లు అసలే తినకూడదు.

వ్యక్తిగత శుభ్రత, వంటగది పరిశుభ్రత చాలా ముఖ్యం.

చికిత్స పద్ధతులు

డయేరియా చాలావరకు కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుంది. చికిత్సలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవడమే ప్రధాన అంశం. ఓఆర్ఎస్, బటర్‌మిల్క్, ఇతర ఫ్లూయిడ్లను తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. త్వరగా కోలుకుంటారు. డయేరియా ఉన్నప్పుడు ఫైబర్, కొవ్వులు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకపోవడం మంచిది. మామూలు డయేరియాకు అయితే రక్త పరీక్ష, మల పరీక్షల అవసరం ఉండదు. కానీ తీవ్రమైన డయేరియా, ఇతర సమస్యలు ఉన్నప్పుడు ఈ పరీక్షలు అవసరం కావచ్చు.

డాక్టర్ దగ్గరికి ఎప్పుడు?

తీవ్రమైన కడుపునొప్పి

విపరీతమైన జ్వరం

మలం జిగురుగా ఉండటం, రక్తం పడటం

దీర్ఘకాలికంగా వాంతులు

డయేరియా లక్షణాలు 3-4 రోజులైనా తగ్గకుంటే వైద్యుణ్ని సంప్రదించాలి.

# బీట్‌రూట్ ఉడికించినదా? పచ్చిదా?
# ఎలా తింటే.. ఆరోగ్యానికి మంచిదంటే..





దుంప కూరల్లో బీట్‌రూట్ ఒకటి. దీనిని రక్తహీనతతో బాధపడేవారు బీట్‌రూట్ ని తినడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ బీట్‌రూట్‌ను తినే ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అయితే బీట్ రూట్ ని ఎలా తినాలో తెలుసా..! ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ దేనిని తినడం వల్ల ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసా? దీనిని తినే ముందు బీట్ రూట్ ఎలా తింటే ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.. శరీరానికి అవసరమైన పోషకాలు ఇచ్చే కూరగాయలలో బీట్‌రూట్ ఒకటి. దీనిని కోసినప్పుడు ఎర్రగా ఉండి.. చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. అయితే దీనిని తినడానికి ఎవరు అంతగా ఇష్టపడరు. దీన్ని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఫోలేట్, ఐరన్, పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉన్న దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. అయితే ఆరోగ్యానికి బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదో తెలుసా..

### ఉడికించిన బీట్‌రూట్ తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌ను ఉడికించి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీట్‌రూట్ ఉడికించినప్పుడు.. దాని ఫైబర్ మృదువుగా ఉంటుంది. అందువల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది. గుండె ఆరోగ్యం, ఆక్సిజన్, కండరాల పనితీరుకు మద్దతు ఇచ్చే పొటాషియం, ఐరెన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు లభించేందుకు బీట్ రూట్ ని ఉడికించడం మంచిది. ఉడికించిన బీట్‌రూట్ తినడం వల్ల శరీరానికి అవసరమైన నైట్రేట్లు లభిస్తాయి. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. రక్త ప్రవాహాన్ని పెంచుతుంది.

### పచ్చి బీట్‌రూట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. దీనిలోని ఫోలేట్ కణాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌ను పచ్చిగా తినడం వల్ల దాని యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్‌ల కారణంగా వాపు తగ్గుతుంది.పచ్చి బీట్‌రూట్ చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

### ఉడికించిన బీట్‌రూట్, పచ్చి బీట్‌రూట్: ఆరోగ్యానికి ఏది మంచిది?

ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదనే సందేహం ఉంటే.. పచ్చి బీట్‌రూట్ శరీరానికి విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో సహా మరిన్ని పోషకాలను అందిస్తుంది. ఉడికించిన బీట్‌రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు.

# స్పోర్ట్స్

## ఇంగ్లాండ్?కు భారీ షాక్- స్టోక్స్ టీమ్?కుపై ఎఫెక్ట్!



గెలుపు జోష్?లో ఉన్న ఇంగ్లాండ్?కు షాక్- ఎంత పనియ్యింది స్టోక్స్ బ్రో!

2025 : లార్డ్స్ టెస్టులో భారత్?పై విజయం సాధించిన ఇంగ్లాండ్?కు ఐసీసీ షాకిచ్చింది. హోరాహోరీ మ్యాచ్?లో గెలిచిన ఇంగ్లాండ్?కు, ఐసీసీ తాజా నిర్ణయం ఆనందాన్ని ఆవిరి చేసింది. ఉత్కంఠగా జరిగిన మ్యాచ్?లో స్లో ఓవర్ రేట్? కారణంగా మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది. అంతటితో ఆగకుండా మరో భారీ షాక్ ఇచ్చింది. ప్రస్తుతం 2025-27 వరల్డ్ టెస్టు ఛాంపియన్?షిప్ కొనసాగుతోంది. ఇంగ్లాండ్-భారత్ టెస్టు సిరీస్ కూడా అందులో భాగమే. ఈ సిరీస్?లో ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలో కొనసాగుతోంది. దీంతో మూడింట రెండు విజయాలతో ప్రస్తుత డబ్ల్యూటీలో ఇంగ్లాండ్ 24 పాయింట్లు, 66.67 శాతంతో రెండో స్థానానికి చేరుకుంది. ఇలాంటి సమయంలో ఇంగ్లాండ్‌కు షాక్ తగిలింది. లార్డ్స్ టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐసీసీ ఇంగ్లాండ్?కు మ్యాచ్ ఫీజులో 10 శాతం ఫైన్?తోపాటు, రెండు పాయింట్లు కోత విధించింది. ఫలితంగా ఇంగ్లాండ్ 22 పాయింట్లు, విన్నింగ్ పర్సంటేజీ 61.11 శాతానికి పడిపోయింది. దీంతో ఇంగ్లీష్ జట్టు రెండో స్థానం నుంచి మూడో ప్లేస్‌కు పడిపోయింది. కాగా ఈ పట్టికలో పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా మూడింటికి మూడు విజయాలు 100 శాతం పర్సెంటేజీతో టాప్?లో కొనసాగుతోంది.

### భారత్ ఎక్కడంటే?

ఈ పట్టికలో ఇంగ్లాండ్ మూడుకు దిగజారగా, శ్రీలంక (16 పాయింట్లు, 66.67 విన్నింగ్ పర్సెంటేజీ) రెండో స్థానానికి దూసుకెళ్లింది. మూడు టెస్టులకుగాను రెండు ఓడిన టీమ్ఇండియా 33.33 విన్నింగ్ పర్సెంటేజీతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. బంగ్లాదేశ్ (16.67 విన్నింగ్ పర్సెంటేజీ) ఐదో స్థానంలో ఉంది. ప్రస్తుత టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో సీజన్. 2027లో ఫైనల్ జరగాల్సి ఉంటుంది. ఈ టోర్నీ ముగిసేనాటికి టాప్ 2లో ఉన్న టీమ్స్ ఫైనల్?లో తలపడతాయి. ఇందులో విన్నింగ్ పర్సెంటేజీ ఆధారంగానే టాప్ 2 డిసైడ్ చేస్తారు. ఇక ఇంగ్లాండ్ పర్యటన విషయానికొస్తే, లార్డ్స్ టెస్టులో విజయంతో ఇంగ్లాండ్ ఐదు మ్యాచ్?ల టెస్టు సిరీస్?లో 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇంగ్లాండ్ లీడ్స్?లో జరిగిన తొలి మ్యాచ్, తాజాగా లార్డ్స్?లో విజయం సాధించింది. ఇక ఎడ్జ్?బాస్టన్?లో జరిగిన రెండో టెస్టులో టీమ్ఇండియా నెగ్గింది. ఇక ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జూలై 23- 27 మధ్యలో జరగనుంది. ఈ టెస్టుకు మాంచెస్టర్ ఓల్డ్ టఫోర్డ్ వేదిక కానుంది.

## రోహిత్, విరాట్ రిటైర్మెంట్?పై
# ఆ ప్రచారం ఫేక్







టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇటీవల అకస్మాత్తుగా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఈ లెజెండ్స్ సడెన్ రిటైర్మెట్ అనౌన్స్?మెంట్?తో ఫ్యాన్స్? షాక్?కు గురయ్యారు. అయితే టెస్టుల్లోంచి వైదొలగాలని బీసీసీఐ పెద్దలు వీరిపై ఒత్తిడి తెచ్చారని, అందుకే రెడ్ బాల్ ఫార్మాట్ నుంచి తప్పుకున్నారని ప్రచారం సాగింది. దీనిపై బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న రాజీవ్ ఈ అంశంపై మాట్లాడారు. సీనియర్లపై బీసీసీఐ ఒత్తిడి అంటూ వచ్చిన ప్రచారం అబద్ధం అని అన్నారు. టెస్టుల్లోంచి తప్పుకోవడమనేది వాళ్ల వ్యక్తిగత విషయమని శుక్లా పేర్కొన్నారు. “రోహిత్, విరాట్ వాళ్లే స్వయంగా రిటైర్మెంట్ ప్రకటన చేశారు. వాళ్లిద్దరూ గొప్ప బ్యాటర్లు. మేము కూడా ఆ ఇద్దరిని ఎంతో మిస్ అవుతున్నాం. అయితే వాళ్లింకా వన్డేల్లో కొనసాగుతున్నారు. అది సంతోషించాల్సిన విషయం” అని శుక్లా అన్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటలోన ఉన్న టీమ్ఇండియా పురుషుల, మహిళల జట్లు మంగళవారం లండన్ సెయింట్ జేమ్స్? ప్యాలెస్?లో బ్రిటన్ కింగ్ చార్లెస్ ను మర్యాదపూర్వకంగా కలిశాయి. ఈ మీట్ అనంతరం శుక్లా మీడియాలో ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ ఏడాది మే లో రోజుల వ్యవధిలోనే రోహిత్, విరాట్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించారు. రోహిత్ 67 టెస్టుల్లో 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు ఉన్నాయి. మరోవైపు కోహ్లీ 123 టెస్టుల్లో 9230 పరుగులు చేశాడు. ఇందులో సెంచరీలు ఉన్నాయి. ఇక రోహిత్ తప్పుకోవడంతో మేనేజ్మెంట్ శుభ్?మన్ గిల్?కు టెస్టు జట్టు పగ్గాలు అప్పగించింది కాగా పురుషుల పర్యటనలో ఇప్పటికే మూడు టెస్టులు పూర్తయ్యాయి. తొలి, మూడో మ్యాచ్?ల్లో ఇంగ్లాండ్ నెగ్గగా, ఎడ్జ్?బాస్టన్?లో టీమ్ఇండియా విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జూలై 23- 27 మధ్యలో జరగనుంది. ఈ టెస్టుకు మాంచెస్టర్ ఓల్డ్ టఫోర్డ్ వేదిక కానుంది. ఈ సిరీస్?లో టీమ్ఇండియా సజీవంగా ఉండాలంటే నాలుగో టెస్టు నెగ్గాల్సిందే. అప్పుడే భారత్ సిరీస్?పై ఆశలతో ఐదో టెస్టుకు వెళ్తుంది.

### చార్లెస్?తో స్పెషల్ మీట్

టీమ్ఇండియా రెండు జట్లు, మేనేజ్?మెంట్ కలిసి చార్లెస్?తో గ్రూప్ ఫొటో దిగారు. ఈ ఫ్రేమ్?లో ఆటగాళ్లతోపాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రాజీవ్ శుక్లా ఉన్నారు. అనంతరం కింగ్ చార్లెస్ ప్లేయర్లతో సరదాగా కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.

# సినిమా చిత్రం


## టైట్ డ్రెస్‌లో అందాల అనన్య





ప్రస్తుతం బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. బాలీవుడ్ నటుడు చుంకీ పాండే నట వారసురాలిగా ‘స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2’ సినిమాతో హిందీ సినిమా పరిశ్రమలో అడుగు పెట్టింది అనన్య పాండే. తండ్రి వారసత్వంతో ఇండస్ట్రీలో అడుగు పెట్టడంతో వరుసగా ఆఫర్లు దక్కాయి. కెరీర్ ఆరంభంలో హిట్, ఫ్లాప్‌తో సంబంధం లేకుండా అనన్య పాండే ఆఫర్లు దక్కించుకుంది. అయితే ఇండస్ట్రీలో ఈమె అడుగు పెట్టిన సమయంలోనే కరోనా కారణంగా రెండు ఏళ్ల పాటు కాస్త తక్కువ సినిమాలు చేయాల్సి వచ్చింది. కరోనా తర్వాత ఈమె బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తోంది. తెలుగులో ఈమె చేసిన లైగర్ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. దాంతో టాలీవుడ్ వైపు ఈమె తిరిగి చూడాలి అనుకోలేదు. %ూశ్రీంశీ =ఝుం% - బిగ్ బాస్ సీజన్9.. ఈసారి రూల్స్ మారాయి ప్రస్తుతం బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆకట్టుకునే అందంతో పాటు, రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పుడు ఏం చేసినా కూడా వాటిని ఫోటోలు తీసి ఇన్‌స్టాలో షేర్ చేసి అనన్య పాండే తాజాగా వర్కౌట్ డ్రెస్ ను ధరించి ఆ ఫోటోలను షేర్ చేసింది. అంతే కాకుండా స్విమ్ సూట్‌ను ధించిన సమయంలోనూ ఈమె సోషల్ మీడియాలో ఫోటోలను షేర్ చేయడం చూస్తూ ఉన్నాం. తాజాగా ఈ టైట్ డ్రెస్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అనన్య పాండే చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - ఈ క్షణం ఎంతో సంతోషంగా ఉంది ఈ ఫోటోల్లో అనన్య పాండే ఇంతకు ముందు కంటే చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్‌తో పాటు ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. సన్నగా నాజూకుగా ఉండే అనన్య పాండే ముందు ముందు బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. అనన్య పాండేకి అందంతో పాటు నటన ప్రతిభ ఉంది. అందుకే ఆమె బాలీవుడ్‌లో ఈమె సరైన హిట్స్ పడకున్నా ఆఫర్లను అందుకుంటుంది అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2019 నుంచి సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి పేరును సొంతం చేసుకుంది. అయితే నటిగా కమర్షియల్ హిట్ కోసం వెయిట్ చేస్తోంది. %ూశ్రీంశీ =ఝుం% - వింబుల్డన్ వెళ్లే స్టార్స్‌పై సోఫీ ఆగ్రహం రొమాంటిక్ కామెడీ మూవీ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 లో నటించడం ద్వారా తన నటన ప్రతిభను కనబర్చే అవకాశం ను దక్కించుకున్న అనన్య పాండే ఆ తర్వాత పలు సినిమాల్లోనూ నటించింది. తాజాగా ఈమె కేసరి చాప్టర్ 2 సినిమాలో నటించింది. ఆ సినిమా కమర్షియల్‌గా ఫ్లాప్ అయినప్పటికీ నటిగా అందులో పర్వాలేదు అనిపించింది. ప్రస్తుతం ఈమె చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయి. వాటితో అయినా ఈమె కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకుంటుందేమో చూడాలి. ఇలాంటి అందమైన రూపం ఉన్న అనన్య పాండేకు లక్ కలిసి రాకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## వింబుల్డన్ వెళ్లే స్టార్స్‌పై సోఫీ ఆగ్రహం



తాజాగా ప్రముఖ నటి సోఫీ చౌదరి ఇన్‌స్టాగ్రామ్‌లో షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వింబుల్డన్ కి హాజరు అయిన సెలబ్రిటీల గురించి ఇన్ఫ్లుయెన్సర్ల గురించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. లండన్‌లో జరిగిన వింబుల్డన్ 2025 కి ప్రపంచ వ్యాప్తంగా వందల సంఖ్యలో సెలబ్రిటీలు హాజరు అయ్యారు. హాలీవుడ్ నుంచి ప్రపంచ దేశాలకు చెందిన ఎంతో మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు. అక్కడ ఫోటోలు దిగి సోషల్ మీడియాలో షేర్ చేయడంను చాలా మంది స్టేటస్‌గా భావిస్తున్నారు. తెలుగు దర్శకుడు సుకుమార్ తన భార్యతో కలిసి ఆటను చూసేందుకు వెళ్లిన విషయం తెల్సిందే. సోనమ్ కపూర్, అనుష్క శర్మ, విరాట్, అప్నీత్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, జాన్వీ కపూర్, మిలింద్ ప్రీతీ జింటా, ఊర్వశి రౌతేలా ఇలా ఎంతో మంది ప్రముఖులు సైతం వింబుల్డన్‌ను చూసేందుకు వెళ్లారు. - స్టార్ కపుల్స్ నికర విలువ ఎన్నివందల కోట్లు అంటే? ఈసారి వింబుల్డన్ గేమ్‌లో బాలీవుడ్ సెలబ్రిటీలు ఎక్కువగా పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. హాలీవుడ్ సెలబ్రిటీలు సింపుల్‌గానే వింబుల్డన్‌ను చూసేందుకు వెళ్తే బాలీవుడ్ సెలబ్రిటీలు మాత్రం ఒక అవార్డ్ వేడుకలో హాజరు అయినట్లుగా అందంగా ముస్తాబయ్యారు. అంతే కాకుండా రెడ్ కార్పెట్ పై ఫోటోలు దిగినట్లుగా ఫోటోలు దిగి వాటిని సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడంతో పాటు, తమ తమ పీఆర్ టీంలతో పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో పబ్లిసిటీ అయ్యేలా చేశారు. వింబుల్డన్ వెళ్లిన వారికి గుర్తింపు గౌరవం ఉంటుంది. అందుకే చాలా మంది ఖర్చు ఎక్కువ అయినా సరే అని అక్కడకు వెళ్లి ఫోటోలు దిగి షేర్ చేసిన వారు ఉన్నారు. %ూశ్రీంశీ =ఝుం% - 150 అనాథ ఆశ్రమాలను దత్తత తీసుకున్న మెగా కోడలు! తాజాగా ప్రముఖ నటి సోఫీ చౌదరి ఇన్‌స్టాగ్రామ్‌లో షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వింబుల్డన్ కి హాజరు అయిన సెలబ్రిటీల గురించి ఇన్ఫ్లుయెన్సర్ల గురించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. అక్కడకు వెళ్లిన వారిలో చాలామందికి ఆటపై ఆసక్తి లేదని, చాలా మంది వ్యక్తిగత అభిరుచితో వెళ్తే, కొందరు ఎంజాయ్ చేసేందుకు వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేసింది. వింబుల్డన్‌ను చాలా మంది సెలబ్రిటీలు ఫ్యాషన్ రన్ వేగా మార్చడం విడ్డూరంగా ఉందని, వారు చేసిన పనితో ముందు ముందు వింబుల్డన్ స్టేజ్ ఒక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ వేడుక మాదిరిగా మారే ప్రమాదం ఉందని సోఫీ చౌదరి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పోస్ట్ చేసింది. - బిగ్ బాస్ సీజన్9.. ఈసారి రూల్స్ మారాయి దయచేసి వింబుల్డన్‌ను ముందు ముందు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌గా మార్చవద్దని విజ్ఞప్తి చేసింది. నాకు టెన్నిస్ పట్ల చాలా అభిమానం ఉంది. నా పేవరెట్స్ సంప్రాస్, అగస్సీ, నాదల్, ఇప్పుడు అల్కరాజ్ లు అంటూ చెప్పుకొచ్చింది. స్కూల్ ఎగ్జామ్స్ టైమ్‌లోనూ మేము టెన్నీస్ మ్యాచ్‌లు చూసిన సందర్భాలు ఉన్నాయని సోఫీ గుర్తు చేసుకుంది. కానీ ఇప్పుడు చాలా మంది టెన్నీస్ పై ఆసక్తి లేకున్నా కూడా వింబుల్డన్ చూసేందుకు వెళ్లారు అంటూ సోఫీ చెప్పుకొచ్చింది. వారు కేవలం తమ స్టార్‌డంను, స్టార్ స్టేటస్‌ను చూపించడానికి అక్కడికి వెళ్లి ఉంటారు అంది. వింబుల్డన్ కి వెళ్లిన వారు టెన్నీస్ పై ఆసక్తితో వెళ్లి ఉంటే నాకేం సమస్య లేదని చెప్పుకొచ్చింది.

## వైరల్ వయ్యారితో మరోసారి దేవి మ్యాజిక్!



టాలీవుడ్‌లో మ్యూజికల్ హిట్స్ అంటే ఎక్కువగా గుర్తొచ్చే మ్యూజిక్ డైరెక్టర్స్ లలో దేవి శ్రీ ప్రసాద్ పేరు టాప్ లిస్టులో ఉంటుంది. టాలీవుడ్‌లో మ్యూజికల్ హిట్స్ అంటే ఎక్కువగా గుర్తొచ్చే మ్యూజిక్ డైరెక్టర్స్ లలో దేవి శ్రీ ప్రసాద్ పేరు టాప్ లిస్టులో ఉంటుంది. ఎన్నో బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ తో ప్రేక్షకుల మన్ననలు పొందిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తాజాగా “జూనియర్” సినిమాలోని “వైరల్ వయ్యారి” పాటతో మరోసారి తన టాలెంట్‌ను నిరూపించుకున్నాడు. కొత్త హీరో కిరీటి రెడ్డి, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ సినిమాలో.. ఈ మెలోడియస్ అండ్ మాస్ మిక్స్ చేసిన పాట హిట్ అయి, ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. %ూశ్రీంశీ =ఝుం% - వోడ్కా బాటిల్‌తో రకుల్ లవ్ షురూ! ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పాటకు రీల్స్ మోత మొదలైపోయింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేకుండా వయ్యారి పాట ప్రతి ఫోన్‌లో వినిపిస్తోంది. డీఎస్పీ కంపోజ్ చేసిన మ్యూజిక్ మాత్రమే కాదు, క్యాచీ లిరిక్స్ కూడా ట్రెండ్ అవుతున్నాయి. సంగీత ప్రవాహానికి తోడు, శ్రీలీల ఎక్స్‌ప్రెషన్స్, కిరీటి ఎనర్జీ పాటను మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి. ఈ పాట ప్రత్యేకత ఏమిటంటే.. కొత్త హీరో కోసం డీఎస్పీ వేసిన సంగీతం ఇది. స్టార్ హీరో లేకపోయినా.. అలాంటి హై ఎనర్జీ సాంగ్ ఇవ్వగల శక్తి డీఎస్పీకే సాధ్యమవుతుంది. తను చేసే ప్రతీ పనిలోనూ డెడికేషన్, కష్టపడే పనితనం కనిపిస్తాయి. అందుకే చిన్న సినిమాగా స్టార్ట్ అయిన “జూనియర్” మూవీకి నేషనల్ లెవెల్ రిచ్ వచ్చింది. - ‘వార్ 2’ లో తారక్ తెర మీదకొచ్చేదప్పుడే! ఇటీవల కాలంలో పుష్ప 2, తండేల్, కుబేరా సినిమాలకి సంగీతం అందించిన డీఎస్పీ.. ఇప్పుడు “జూనియర్” పాటతో మరో మ్యూజిక్ సంచలనం నమోదు చేశాడు. ఆయన్ని ఎందుకు హిట్ మెషీన్ అంటారో మరోసారి రుజువైంది. పాటలతో సినిమాల రేంజ్‌ను పెంచగల సత్తా ఉన్న మ్యూజిక్ డైరెక్టర్ అని చెప్పకనే చెప్పాలి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పాటకు డ్యాన్స్ చేసే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక డీఎస్పీ చేసిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా సినిమాలో హైలైట్ అయ్యే అవకాశం ఉంది. “కుబేరా” టీజర్‌లో వినిపించిన బీజీఎమ్ ఇప్పటికే ప్రేక్షకులను ఫిదా చేసింది. అలాగే “వైరల్ వయ్యారి” పాట సినిమా రిలీజ్‌కి ముందు ఓ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com